
రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టింది

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

ANNIVERSARY CELEBRATIONS
3rd ANNIVERSARY



గత రెండు సంవత్సరాలుగా ఆదరించిన
పాఠకులకు, ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు,
మిత్రులకు కృతజ్ఞతలు
ఎడిటర్ - చల్లా శ్రీకాంత్,
చీఫ్ ఎడిటర్ - చల్లా శ్రీనివాసరావు



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 76 | మంగళవారం 4 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 76 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 4 TUESDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00


### కార్తీక మాసం రద్దీ

## ఆలయాల్లో భద్రతపై పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

- పవిత్ర కార్తీక మాసం రద్దీపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష
- కాకినాడ జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో భక్తుల భద్రతపై అధికారులకు ఆదేశాలు
- అన్నవరం, పిఠాపురం వంటి క్షేత్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచన
- కాశీబుగ్గ ఘటనను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టీకరణ
- క్యూ లైన్లు, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం



అమరావతి: పవిత్ర కార్తీక మాసం సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకు భక్తుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో, కాకినాడ జిల్లా పరిధిలోని పుణ్యక్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎక్కడా అసౌక ర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికా రులపై ఉందని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలైన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ క్షేత్రం, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలకు కార్తీక మాసంలో భక్తులు భారీ సంఖ్యలో వస్తారని, ఈ రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాటా ్లడుతూ, "కాశీబుగ్గ ఘటనను దృష్టిలో ఉంచుకొని దేవాదాయ శాఖ ఆలయాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జిల్లాలోని ప్రసిద్ధ క్షేత్రాలతో పాటు ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న ఆలయాల జాబితాను కూడా సిద్ధం చేసి, వాటి వద్ద రద్దీని పర్యవేక్షించాలి" అని అధికారులను ఆదేశిం చారు. ఈ నెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆ తర్వాత రోజుల్లో రద్దీ అనూహ్యంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేసుకోవాలన్నారు. ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో భక్తుల సంఖ్య భారీగా ఉంటుందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాదాయ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. "భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలి. ఆల య పరిసరాలు, క్యూ లైన్ల వద్ద సీసీ కెమెరాలతో నిరం తర పర్యవేక్షణ ఉండాలి. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పారిశుధ్యాన్ని కాపాడాలి. రద్దీకి తగినట్లు ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలి. ఆలయాల సమీపంలోని జాతీయ రహదారులపై ట్రాఫిక్‌ను నియ ంత్రిస్తూ ప్రమాదాలు జరగకుండా చూడాలి. రద్దీ ఎక్కు వగా ఉండే రోజుల్లో వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయాలి" అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

### 'మీ బోధనా శైలి అద్భుతం'..

## పాతపట్నం టీచర్‌ను మెచ్చుకున్న నారా లోకేశ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిపై ప్రశంసల వర్షం కురిపించారు. వినూత్న బోధనా పద్ధతులతో విద్యార్థులను ఆకట్టుకుంటున్న శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ఏపీ మోడల్ స్కూల్ బోటనీ టీచర్ బల్లెడ అప్పలరాజును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇందుకు సంబంధించిన 27 సెకన్ల వీడియోను లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు.

**ల్యాబ్‌ను అద్భుతంగా మార్చిన టీచర్**

పాతపట్నం మోడల్ స్కూల్‌లో బోటనీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అప్పలరాజు, తోటి సిబ్బంది సహకారంతో పాఠశాలలోని బయాలజీ ల్యాబ్‌ను కళాత్మకంగా, విజ్ఞానదాయకంగా తీర్చిదిద్దారు. కేవలం ప్రయోగ పరికరాలకే పరిమితం చేయకుండా, మానవ అవయవాలు, మొక్కల భాగాలు, నైతిక విలువలు, జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన చేతిరాత పోస్టర్లు, రంగురంగుల చిత్రాలతో ల్యాబ్‌కు కొత్త రూపునిచ్చారు. విద్యార్థులు మైక్రోస్కోప్‌లతో ప్రయోగాలు చేస్తున్న దృశ్యాలు ఆ వీడియోలో ఆకట్టుకున్నాయి. పరిమిత వనరులున్న గ్రామీణ ప్రాంతాల్లో విద్యను ఎలా ఆసక్తికరంగా మార్చవచ్చో అప్పలరాజు ఆచరణలో చూపిస్తున్నారు.

**టీచర్‌ను అభినందిస్తూ లోకేశ్ ట్వీట్**

ఈ స్ఫూర్తిదాయకమైన ప్రయత్నాన్ని చూసి ముగ్ధుడైన నారా లోకేశ్, అప్పలరాజు మాస్టారిని అభినందిస్తూ ట్వీట్ చేశారు. "బల్లెడ అప్పలరాజు మాస్టారు, మీ కళాత్మక బోధనా శైలి చూడ ముచ్చటగా ఉంది. ఏపీ మోడల్ స్కూల్ పాతపట్నంలో బోటనీ సబ్జెక్టు బోధిస్తూనే.. సహ ఉపాధ్యాయులు, సిబ్బంది సహకా రంతో ల్యాబ్‌ను ఆకర్షణీయంగా, విజ్ఞానవంతంగా తీర్చిదిద్దిన తీరు స్ఫూర్తినిస్తోంది. సైన్స్, మోరల్ వేల్యూస్, జనరల్ నాలెడ్జ్ ప్రతిబింబించేలా ల్యాబ్‌ను ఆర్టిస్టిక్‌గా రూపొందించి, నిర్వహిస్తున్న తీరు అభినంద నీయం" అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, అప్పలరాజు వంటి ఉపాధ్యాయుల కృషి పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య విద్యా అంతరాలను తగ్గించడానికి దోహదపడుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## వరాలు ప్రకటించడానికి ముందు వాటికి సమాధానం చెప్పండి




న్యూఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీయే కూటమి వరాలు ప్రకటిస్తోందని, గత ఇరవై ఏళ్లలో ఏం చేశారో చెప్పాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలను ఏఐసీసీ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. సోన్‌బర్సాలో నిర్వహించిన ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, ప్రధానమంత్రి అనవసర విషయాలన్నీ మాట్లాడుతున్నారని విమర్శించారు. బీహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అవినీతి, దుష్పరిపాలనపై మాత్రం నోరు మెదపడం లేదని మండిపడ్డారు. దేశాన్ని, బీహార్‌ను అవమానించారని ప్రతిపక్ష నాయకులపై ప్రధాని ముద్ర వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంలో కొత్తగా 'అవమానాల మంత్రిత్వ శాఖ'ను ఏర్పాటు చేయాలని ఎద్దేవా చేశారు. అభివృద్ధి గురించి మాట్లాడకుండా దేశాన్ని, బీహార్‌ను అవమానిస్తున్నారని విమర్శలు చేయడమేమిటని అన్నారు. ఎన్నికలు ఉన్నాయనే కారణంతో వరాలు ప్రకటించడం కంటే ముందు ఇన్నేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. బీహార్ ప్రభుత్వాన్ని నితీశ్ కుమార్ నడపడం లేదని, ప్రధానమంత్రి, ఇతర వ్యక్తులు ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రిస్తున్నారని అన్నారు. ప్రజల ఓటు హక్కును లాక్కునేందుకు చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళుతోందని, వారికి ఉపాధి అవసరమని అన్నారు.

## కర్నూలు బీసీ భవనానికి ఎంపీలాడ్స్ నుంచి కోటి మంజూరు: ఆర్ కృష్ణయ్య



కర్నూలు నగరంలో అసంపూర్తిగా ఉన్న బీసీ భవన నిర్మాణానికి తన ఎంపీ లాడ్స్ నిధుల నుంచి కోటి రూపాయలు కేటాయిస్తానని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ప్రకటించారు. ఆదివారం ఆయన కర్నూలు నగరంలో విలేకరులతో మాట్లాడారు. పార్లమెంటులో వెంటనే బీసీ బిల్లును ప్రవేశపెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ బిల్లు ఆవశ్యకతను వివరిస్తూ, ఈ అంశంపై త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసి మద్దతు కోరనున్నట్లు కృష్ణయ్య తెలిపారు. పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశపెట్టేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన ముఖ్యమంత్రిని అభ్యర్థిస్తామన్నారు. ఈ బిల్లును ఆమోదింపజేయడం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వల్లే సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. జనాభా గణనలో కులగణన చేపట్టాలన్న తమ విజ్ఞప్తిని గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆర్. కృష్ణయ్య విమర్శించారు. అయితే, ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం ఈ విషయంలో సానుకూలంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ వృత్తిదారులకు రాయితీపై రుణాలు అందించి ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటోందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, డీసీఎంఎస్ ఛైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జోగి రమేశ్‌కు సహకరిస్తే పోలీసులపైనా చర్యలు



అమరావతి: కల్తీ మద్యం కేసులో వైసీ పీ నేత జోగి రమేశ్‌ను పూర్తి ఆధారాలతోనే పోలీసులు అరెస్టు చేశారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగానే జోగి రమేశ్ నకిలీ మద్యం తయారు చేయించారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కేసులో అన్ని ఆధారాలూ సేకరించిన తర్వాతే చట్టపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం మీడియాతో మాట్లాడుతూ... జోగి రమేశ్‌కు, మరో నిందితుడైన జనార్ధనరావుకు మధ్య ఉన్న సంబంధం అందరికీ తెలిసిందేనని అన్నారు. జనార్ధనరావు నేరుగా జోగి రమేశ్ ఇంటికి వెళ్లినట్లు నిర్ధారించే సీసీటీవీ ఫుటేజ్ కూడా తమ వద్ద ఉందని ఆయన వెల్లడించారు. బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత జోగి రమేశ్‌కు ఏమాత్రం లేదని విమర్శించారు. ఈ కేసు దర్యాప్తు విషయంలో ఎవరూ జోక్యం చేసుకోవద్దని మంత్రి హెచ్చరించారు. ఒకవేళ పోలీసు శాఖలో ఎవరైనా అధికారులు ఉద్దేశపూర్వకంగా జోగి రమేశ్‌కు అనుకూలంగా వ్యవహరించినా, కేసును తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించినా వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుందని, దోషులు ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు.

### విజయవాడ జైలు నుంచి

## నెల్లూరు జైలుకు జోగి రమేశ్ తరలింపు




అమరావతి: నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్, ఆయన సోదరుడు రాముకు న్యాయస్థానం 10 రోజుల రిమాండ్ విధించింది. ఈ నెల 13వ తేదీ వరకు వారికి జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఈ తెల్లవారుజామున ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ఆదేశాల మేరకు తొలుత విజయవాడ జైలుకు వారిని తరలించారు. అనంతరం నెల్లూరు జైలుకు మార్చారు. నిన్న ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్‌ను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం విజయవాడలోని తూర్పు ఎక్సైజ్‌శాఖ కార్యాలయానికి తరలించి సుమారు 12 గంటల పాటు సుదీర్ఘంగా విచారించారు. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న జనార్ధనరావుతో ఉన్న సంబం ధాలపై అధికారులు ఆరా తీశారు. రమేశ్‌తో పాటు ఆయన సోదరుడు రామును కూడా వేర్వేరుగా, కలిపి ప్రశ్నించి వివరాలు సేకరిం చారు. విచారణ అనంతరం వైద్య పరీక్షలు పూర్తి చేసి, సోదరులిద్దరినీ న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఇరుపక్షాల వాదనలు ప్రారంభమయ్యాయి. సుదీర్ఘ వాదనల అనంతరం సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ రిమాండ్‌కు ఆదేశించారు. దీంతో తొలుత వారిని విజయవాడ జిల్లా జైలుకు, అక్కడి నుంచి నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు.

### జోగి రమేశ్‌ను సస్పెండ్ చేయగలరా?

## జగన్‌కు పట్టాభి సవాల్

- అన్ని ఆధారాలతోనే జోగి రమేశ్ ను అరెస్ట్ చేశారన్న పట్టాభి
- వివాదాన్ని పక్కదారి పట్టించేందుకే జగన్ కొత్త నాటకాలు అని విమర్శ
- జగన్ కుటుంబానికే నకిలీ మద్యం కమీషన్లు అని ఆరోపణ



అమరావతి: మాజీ ముఖ్యమంత్రి జగన్ పై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి జోగి రమేశ్ ను వైసీపీ నుంచి సస్పెండ్ చేసే ధైర్యం జగన్‌కు ఉందా? అని ఆయన సవాల్ విసిరారు. ములకలచెరువు మద్యం కేసులో ఆరోపణలు రాగానే తమ పార్టీ నేత జయచంద్రారెడ్డిని టీడీపీ తక్షణమే సస్పెండ్ చేసిందని గుర్తుచేశారు. టీడీపీకి, వైసీపీకి మధ్య ఉన్న వ్యత్యాసం ఇదేనని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నకిలీ మద్యం కేసును పక్కదారి పట్టించేందుకే జగన్ కొత్త నాటకాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. పక్కా ఆధారాలతోనే జోగి రమేశ్ ను అధికారులు అరెస్ట్ చేశారని, ఇందులో ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు లేదని తెలిపారు. ఈ కేసులో నిందితులైన అద్దేపల్లి సోదరులతో జోగి రమేశ్ జరిపిన ఫోన్ సంభాషణలు, వాట్సాప్ చాటింగ్‌లు వాస్తవం కాదా? అని పట్టాభి నిలదీశారు. "నకిలీ మద్యం దందా ద్వారా వైసీపీ నేతలు కోట్లాది రూపాయలు దండుకున్నది నిజం కాదా? విదేశాల్లో నడిపిన దందాను ఇక్కడ కూడా అమలు చేయడానికి శిక్షణ ఇచ్చి, నకిలీ మద్యం తయారు చేయించింది వాస్తవం కాదా?" అని పట్టాభి ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మొత్తం వ్యవహారం జగన్ కుటుంబ సభ్యులకు కమీషన్లు ముట్టజెప్పడానికే సాగిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. నైతిక విలువలు ఉంటే తక్షణమే జోగి రమేశ్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# జిల్లా ప్రజలు వారి సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకంతో కలెక్టరేట్ వస్తారు: జాయింట్ కలెక్టర్ భావన




రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 03 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను శ్రద్ధతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ భావన అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ భావన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో కలెక్టరేట్ వస్తారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల జరిగిన పంట నష్ట వివరాలను వెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు. తుఫాను ప్రభావంవల్ల నష్టపోయిన బాధితుల కు నగదు, బియ్య%శీ% పంపిణీపూర్తి చేయాల నిఆమె అధికారులకు చెప్పారు. తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న కౌలు రైతులను ఆదుకోవాల ని రైతు సంఘాల ప్రతి నిధులు జాయింట్ కలెక్టర్ ని కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. కొల్లూరు మండలం అనంత గ్రామానికి చెందిన రైతులు విత్తనాల కంపెనీ వారి మాటలు నమ్మి నకిలీ విత్తనాలు వేశామని వరి పంట దిగుబడిని కోల్పోయా మని న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ కు అర్జి ఇచ్చారు. ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిని విచారణ చేపట్టి చర్యలు తీసుకో వలసినదిగా ఆదేశించారు. ఈనెల 1వ తేదీన భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా95 శాతం పెన్షన్లు పంపిణీ చేసిన బాపట్ల మున్సిపాలిటీ ద్రవిడ కాలనీ సచివాలయ సిబ్బంది చిమట వెన్నెలను జాయింట్ కలెక్టర్ జ్ఞాపిక ఇచ్చి శాలువాతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ లవన్న, ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్






రాధామాధవి, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్రావు మార్కెటింగ్ శాఖ ఏడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జిల్లా ఎస్పీ ను ఆశ్రయించిన 83 మంది అర్జీ దారులు



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 03 : అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని జిల్లా పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. అర్జీలు పదేపదే పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని తెలిపారు. మహిళలు, వృద్ధుల యొక్క ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీలను పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. భూ వివాదాలు, ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మోసాలు వంటి పలు సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 83 మంది అర్జీ దారులు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విచ్చేసి తమ సమస్యలను విన్నవించుకున్నారని, వారి అర్జీలను చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కార్తీక సముద్ర స్నానాల పై తాత్కాలిక నిషేధం



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 03 : కార్తీక పౌర్ణమి నవంబర్ నెల 5వ తేదీ బుధవారం వరకు జిల్లా లోని సముద్రములలో స్నానములు తాత్కాలికముగా నిషేది0చబడినవని సోమవారం జిల్లా కలెక్టర్ వారి కారి కార్యలయము నుండి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారుల ఆదేశాలమేరకు బాపట్ల, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారులు సోమవారం సముద్రతీర ప్రాంతాలన్ని పరిశీలించారు. ఇటీవలి 'మొ0థా' తుఫాన్ ప్రభావంతో బాపట్ల, చీరాల, వేటపాలెం తీరప్రాంత సముద్రములో మరియు అంచు భాగంలో గుంటలు ఏర్పడినట్లు అధికారులు గుర్తించారు. గజ ఈతగాళ్లతో చేసిన పరీక్షల్లో ప్రస్తుతం అక్కడ ప్రజల స్నానాలకు అనుకూలమైన పరిస్థితులు లేవని నిర్ధారణ అయ్యిందని, ఈ నేపథ్యంలో 4వ తేదీ మంగళవారం మరియు 5 వ తేదీ బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా బాపట్ల, చీరాల మరియు వేటపాలెం సముద్ర ప్రాంతాలలో ఎవ్వరూ స్నానాలకు రాకూడదని, ఈ రెండు రోజుల పాటు సముద్రతీర ప్రాంతంలో పోలీసు గస్తీ కొనసాగుతుంది, ఎవ్వరినీ సముద్ర స్నానాలకు అనుమతించరని, సాధారణ పరిస్థితులు తిరిగి ఏర్పడిన తర్వాతే ప్రజా స్నానాలకు అనుమతులు ఇవ్వబడతాయని అధికారులు ప్రకటనలో తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించి అధికారుల సూచనలు పాటించవలసిందిగా బాపట్ల జిల్లా అధికారులు కోరారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడికి 7 సంవత్సరాల జైలు శిక్ష, పదివేలు జరిమానా



రాయల్ జర్నలిజం(బాపట్ల) నవంబర్ 03 : జిల్లాలోని కొరిశపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో 2020లో చోటుచేసుకున్న హత్యాయత్నం కేసులో నిందితుడు మోదుగుల స్వామి రెడ్డి (37) కు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ అద్దంకి అసిస్టెంట్ సెషన్స్ కోర్టు గౌరవ న్యాయమూర్తి శ్రీమతి డి.నాగ వెంకటలక్ష్మి సోమవారం తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు కోర్టు మానిటరింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అభినందిం చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ "నేరం చేసిన వారికి న్యాయస్థానంలో శిక్ష పడినప్పుడే బాధితుడికి మనం న్యాయం చేసినట్లవుతుంది" అని ఎస్పీ పేర్కొన్నారు. 2020 మే 14న సాయంత్రం 5 గంటల సమయంలో కొరిశపాడు మండలంలోని కృష్ణరాజు పాలెం గ్రామానికి చెందిన భవనం చిన్న రెడ్డి (50) తన మామయ్య కొప్పోలు వెంకటేశ్వర రెడ్డితో కలిసి పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా, అదే గ్రామానికి చెందిన మోదుగుల స్వామి రెడ్డి పాత కక్షల నేపథ్యంలో గొడవ పెట్టుకొని గడ్డపారతో దాడి చేశాడని, దాడిలో చిన్న రెడ్డి ఎడమ భుజం, కుడి తొడపై తీవ్రమైన గాయాలతో నేలపై కూలిపోయాడు. వెంటనే ఆయన బంధువులు గాయపడిన బాధితుడిని ఒంగోలు సంఘమిత్ర ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారని, ఈ ఘటనపై అప్పటి కొరిశపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె. మల్లికార్జున కేసు నమోదు చేశారు. దర్యాప్తు సమయంలో ప్రత్యక్ష సాక్షులను విచారించి, భౌతిక సాక్ష్యాధారాలను సేకరించి, నిందితుడిపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో కేసు విచారణ అద్దంకి అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో కొనసాగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి. వీరనారాయణ నిందితుడి నేరాన్ని తగిన సాక్ష్యాలతో నిరూపించడంతో కోర్టు నిందితుడిని దోషిగా తేల్చి 7 సంవత్సరాల జైలు శిక్ష, రూ.10,000 జరిమానా విధించింది. ఈ కేసు విజయవంతంగా న్యాయస్థానంలో రుజువు కావడానికి కృషి చేసిన చీరాల డీఎస్పీ ఎమ్.డి. మొయిన్, అద్దంకి సీఐ మల్లికార్జున రావు, కొరిశపాడు ఎస్ఐ వై. సురేష్, కోర్టు కానిస్టేబుల్ జి. ఆనంద్ తదితర పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. "ప్రతీ కేసులో సాక్ష్యాల ఆధారంగా దర్యాప్తు జరిపి న్యాయస్థానంలో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయడం ద్వారా మాత్రమే బాధితులకు నిజమైన న్యాయం లభిస్తుందన్నారు.

# పూరీ - తిరుపతి ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో 2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న బాపట్ల జిల్లా పోలీస్

## గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను అక్రమ రవాణా, విక్రయాలు జరిపితే ఉపేక్షించబోము



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 03 : పూరీ-తిరుపతి ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో సోదాలు నిర్వహించి 2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్.బి-2 సీఐ ఎం. రాంబాబు తెలిపారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం రాంబాబు ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, జీఆర్పీ, ఆర్‌పీఎఫ్, ఈగల్ సెల్ సిబ్బంది జాయింట్ ఆపరేషన్‌తో పూరీ-తిరుపతి ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో సోదాలు నిర్వహించారు. ఇన్స్పెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించబడిన జాయింట్ ఆపరేషన్‌ను బాపట్ల రైల్వే స్టేషన్ నుంచి చీరాల రైల్వే స్టేషన్ మధ్య నిర్వహించారు. పూరీ - తిరుపతి ఎక్స్‌ప్రెస్ బోగీలలోని లగేజీలను పోలీస్ అధికారులు, సిబ్బంది, జాగిలాలతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో 2 కేజీల గంజాయి ప్యాకెట్లను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.బి-2 ఇన్స్పెక్టర్ ఎం.రాంబాబు మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టే లక్ష్యంతో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు పూరీ నుంచి తిరుపతి వెళుతున్న ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, జీఆర్పీ, ఆర్‌పీఎఫ్, ఈగల్ సెల్ సిబ్బందితో జాయింట్ ఆపరేషన్‌లో సోదాలు నిర్వహించాయని తెలిపారు. బాపట్ల రైల్వే స్టేషన్ నుండి చీరాల రైల్వే స్టేషన్ మధ్య పోలీస్ అధికారులు, సిబ్బంది, జాగిలాలతో నిర్వహించిన తనిఖీలలో 2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. జిల్లాలో ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను అక్రమ రవాణా, విక్రయాలు జరిపితే ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.







# విస్తృతంగాసేవలందించాలి: లైన్స్ జిల్లాగవర్నర్ ఆంజనేయులుపిలుపు




**ఎన్టీఆర్ జిల్లా, మైలవరం ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా మైలవరంలయనిజం ద్వారా విస్తృతంగా సేవలు అందించాలని లయన్ 316%ఎ% జిల్లా గవర్నర్ వివిపిఎస్ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఉమ్మడి కృష్ణాజిల్లా,లయన్ సెకండ్ క్యాబినెట్ సమావేశం ఆదివారం రాత్రి స్థానిక ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా ఈ ఏడాది కాలంలో లయన్స్ క్లబ్బుల ద్వారా చేయవలసిన సేవా కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లైనిజం ఉందన్నారు. లయ నిజం అంటేనే సేవా అని ఆ సేవ ద్వారానే గుర్తింపు వస్తుందన్నారు. వివిధ లైన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసి వివిధ వర్గాల వారికి సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ పి ఎం సి సి దామర్ల శ్రీ శాంతి,జిల్లా ఫస్ట్ గవర్నర్ ఎన్ వి విఎస్ ప్రసాద్, సెకండ్ వైస్ గవర్నర్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా క్యాబినెట్ మెంబర్ సిహెచ్ బాలగోపాల్ రెడ్డి, జెడ్ సి తిరుమల శెట్టి శ్రీధర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాస్తి వెంకటేశ్వరరావు, లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం పిఎస్టి లు చనుమోలు నాగభూషణం, శీలం రామిరెడ్డి, చలవాది హరీష్ కుమార్ గుప్తా, జిల్లా నుండి లైన్స్ మెంబర్లు పాల్గొన్నారు.

# ఘనంగా లంక లితీష్ జన్మదిన వేడుకలు..



**ఎన్టీఆర్, జిల్లా మైలవరం**
మైలవరం మండలంలో నీ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ కార్యాలయం నందు, మైలవరం లోని పలు కూడలి నందు తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు...ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకీ నిరంతర శ్రామికుడు, మైలవరం ప్రాంత ప్రజలు ఆపదలో వున్నవారికి అండదండలుగా వుంటూ, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న, తెలుగు యువత అధ్యక్షులు లంక లితిష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకో వాలని కోరుకుంటూ భారీ కేక్ కటింగ్ లు నిర్వహించారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విపత్తు సమయంలో ఎప్పుడూ అండగా ఉంటాం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం**
విపత్తు సమయంలో మత్స్యకార కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ సహకారంతో సమకూర్చిన 50 కేజీల బియ్యం, కేజీ పంచదార, లీటరు నూనె ప్యాకెట్, కేజీ కందిపప్పు, బంగాళాదుంపలు, ఉల్లిపాయలును కోలింగాల పేటలోని 145 మత్స్యకార కుటుంబాలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక నాయకులు, అర్బన్ తహసీల్దార్ తదితరులతో కలిసి సోమవారం ఆందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుపాను ప్రభావం వల్ల వేట నిషేధం సమయంలో ఇంటికే పరిమితమైన మత్స్యకార కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. కొద్ది రోజుల క్రితం తమ భవానీఛారిటబుల్ ట్రస్టు తరపున సహకారం అందించడం జరిగిందన్నారు. గట్టుపై ఉన్న బాధితులను ఆదుకుంటామని ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ సహకారంలో నేడు బాధితులకు సహాయం అందించామన్నారు. ఇక నుంచి 145 కుటుంబాలకు అండగా ఉంటా మని, కష్టసమయాల్లో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సాయం అందించామని ఈ విషయాన్ని ఎల్లప్పుడూ గుర్తించుకోవాలని మత్స్యకార కుటుంబాలను కోరారు. కూటమి ప్రభుత్వం ఒక బాధ్యతగా ముందుకొచ్చి 145 కుటుంబాలకు సహాయ సహకారాలు అందించిందన్నారు. డిపార్టుమెంటు అధికారులు సానుకూలంగా స్పందించి ముందుకొచ్చారన్నారు. చంద్రబాబు సహకారంతో ఈ నిత్యావసర వస్తువులను అందిస్తున్నామని ఆదిరెడ్డి వాసు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో పాటు భవానీ ట్రస్టు తరపున ఎప్పుడూ అన్ని విధాలా మత్స్యకార కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం లంకల్లో ఉన్న తుపాను బాధితులను తీసుకొచ్చి ఆర్థికసాయం అందించారే తప్ప గోదావరి గట్టుపై ఉన్న మత్స్యకార కుటుంబాలను, బాధితులకు ఎటువంటి సాయం అందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక యువకులు, మత్స్యకార కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ల్యాబ్‌లు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి




**విజయవాడ**
సుజనా ఫౌండేషన్, మరియు భాగ్య నగర్ గ్యాస్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో,ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, పశ్చిమ నియోజకవర్గం, కబేళా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో, రూ 12 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన కెమిస్ట్రీ, బయాలజీ, జువాలాజి , ఫిజిక్స్ ల్యాబ్ లను ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రారంభించారు.ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ , స్థానిక కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య మరియు కూటమి నేతలతో కలిసి, ఎమ్మెల్యే సుజనా ల్యాబ్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ.., పశ్చిమ నియోజకవర్గం లో విద్యా వైద్య, రంగాలకు అధికప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు చదువుతోపాటు శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందేలా సుజనా ఫౌండేషన్,భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో కెమిస్ట్రీ, బయాలజీ, జువాలాజి, ఫిజిక్స్ ల్యాబ్ లను ప్రారంభించామని తెలిపారు.ఈ ప్రయోగశాలల వలన విద్యార్థులకు సైన్స్ పట్ల పరిజ్ఞానం పెరుగుతుందని విద్యార్థిని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,బాగా చదువుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళాశాలలో మొక్కలను నాటారు..గతంలో కళాశాలను సందర్శించినప్పుడు విద్యార్థుల కోసం ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ హఫీజ్ షేక్ అహ్మద్ కోరారని,స్థానిక శాసనసభ్యుడిగా , బాధ్యతగా, తన కర్తవ్యాన్ని నిర్వర్తించానన్నారు. పశ్చిమ లో విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తున్నామని తెలిపారు.శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు మేధస్సుకు పదును పెట్టి కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి కోరారు.సహకారం అందించిన భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ మాజీ ఏండీ కర్నాటి రామ్మోహన్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేసిన సుజనా ఫౌండేషన్ సిబ్బంది వీరమాచనేని కిరణ్, హరీష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హాఫీజ్ షేక్ అహ్మద్, అధ్యాపకులు వెంకట్, రఫీక్, సుల్తానా, రమణ,రాజేశ్వరరావు, పశ్చిమ నియోజకవర్గం ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ పైలా సురేష్, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్,మైలవరపు కృష్ణ, పగడాల కృష్ణ, తిరుపతి అనూష, తిరుపతి సురేష్, రెడ్డి పల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# "భీమవరం రహదారులకు తక్షణ సాయంగా రూ 17 కోట్ల మంజూరు....

**భీమవరం** భీమవరం నియోజకవర్గానికి సంబంధించి రహదారులకు అత్యవసర నిధులుగా రూ 17 కోట్ల మంజూరు చేశారని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం భీమవరం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ రోడ్లకు సంబంధించి చాలా నివేదికలు వచ్చాయని, గతంలో ఎన్ఆర్ఈజీఎస్ 11 ద్వారా రూ 9 కోట్ల పనులు పూర్తి చేసామని, ఇటీవలే మరో రూ 5 కోట్లు మంజూరు చేశారన్నారు. ఇటీవల కాలంలో రోడ్లో పటిష్టతకు రూ 100 కోట్లతో ప్రతిపాదన పంపించగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ఈ నిధులు మంజూరుకు ఆదేశాలు ఇచ్చారన్నారు. అందులో భాగంగానే తొలి విడతగా 17 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. ఇటీవల తుఫాను కారణంగా నష్టపోయిన వారికి తొలి విడతగా బియ్యం అందజేశామని, నష్టపరిహారం కూడా త్వరలో అందిస్తామన్నారు. తుఫాను అప్రమత్తం చేయడంలోనూ, తుఫాను సమయంలో జిల్లా కలెక్టర్ నాగరాణి ఎంతో కృషి చేశారని అభినందించారు. వారు తీసుకున్న ముందస్తు చర్యల వలన విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొ న్నామని ఎమ్మెల్యే అన్నారు.రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ మాట్లాడుతూ తుఫాన్ కారణంగా సంభవించిన నష్టాలను సకాలంలో స్పష్టంగా ఎన్యుమరేషన్ పూర్తి చేసి, పూర్తిస్థాయి నివేదికలను ఈ సమర్పించినప్పుడే ప్రభుత్వం నుంచి వచ్చే సాయం బాధితులకు నూరు శాతం అందుతుందన్నారు. నష్టాలపై తయారైన నివేదికలను ఎమ్మెల్యేలకు వెంటనే అందించేలా చూడాలని సూచించారు. శాసనమండలి చైర్మన్ కొయ్య మోషేను రాజు, ఎమ్మెల్సీ కొరు శ్రీనివాస్, ఎపిఎసి చైర్మన్ కలిదిండి సుజాత పాల్గొని మాట్లాడారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

**భీమవరం** పజా ఫిర్యాదులు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మరల మరల అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్., పోలీస్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 3 న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి శాశ్వత పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట



పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 7 అర్జీలను ఎస్పీ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హ్యూమానిటీ ఫౌండేషన్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కళ్లజోళ్ల పంపిణీ



**మచిలీపట్నం**హ్యూమానిటీ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ హసీమ్ బైగ్ గారికి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా ఆత్మీయ అభినందన కార్యక్రమం భాస్కరపురం లోని సనస్టార్ స్కూల్ ప్రాంగణంలో హ్యూమానిటీ ఫౌండేషన్ ఫౌండర్ నూర్జహాన్ ఘనంగా నిర్వహించారు. సంస్థ స్థాపించి వివిధ రకాల సేవలను పేదలకు అందిస్తూ నేటికి సంవత్సరం పూర్తి ఐన సందర్భంగా కేక్ కట్ చేసినారు. హ్యూమానిటీ ఫౌండేషన్ మరియు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ జి భాను మూర్తి గారి ద్వారా నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో అర్హులైన 110 మందికి ఉచిత కళ్ళజోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్య అతిధులు గా విచ్చేసిన ఆర్ పేట సి ఐ ఏసుబాబు మరియు ఎస్ సాయి స్వరూప్ (మాజీ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ) గారి ద్వారా ప్రారంభించారు. 29 మంది కి ఉచితంగా కంటి ఆపరేషన్ లను త్వరలో డాక్టర్ గారి ద్వారా చేయిస్తామన్నారు. ఆప్టీకల్స్ షాప్స్ అసోసియేషన్ వారు లబ్దిదారులకు కళ్ళజోళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో హ్యూమానిటీ అధ్యక్షురాలు నూర్జహాన్, ట్రెజరర్ నాగూర్ హుస్సేన్, సెక్రటరీ అజ్మా తున్నిసా,అనిల్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జి కిషోర్, ఉపాధ్యక్షులు బొమ్మిడి స్వామి, స్టార్ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీరామ్, చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, రాష్ట్ర కన్వీనర్ ముదిగొండ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్

మచిలీపట్నం : జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యాధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కమిటీ సమావేశం జరిగింది. తన ఛాంబర్ లో ఆయన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్



జడ్జి కేవీ రామకృష్ణయ్యతో కలిసి జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను కమిటీ సభ్యులతో చర్చించారు. వైద్య పరీక్షల కోసం ఏఆర్టీ సెంటర్లకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉన్న లేబరేటరీలు, చికిత్స, కౌన్సిలింగ్ సెంటర్లు, ఇతర సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు యాంటీరెట్రోవైరల్ థెరపీ (ఏఆర్టీ) చికిత్స క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇతరులకు వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చని తెలిపారు. ఈ చికిత్స రక్తంలో వైరస్ స్థాయిని తగ్గిస్తుందని, రోగనిరోధక శక్తిని కాపాడటంతో పాటు వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధిస్తుందన్నారు. బాధితులు క్రమం తప్పకుండా ఏఆర్టీ మందులు వాడే విధంగా సంబంధిత వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వ్యాధి సంక్రమణపై పట్టణ, గ్రామీణ ప్రాంతాలతో పాటు కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.మచిలీపట్నంలో ఏఆర్టి సెంటర్ ఆధునీకరించారని, అయితే గుడివాడలోని ఏఆర్టి సెంటర్ కు సరియైన భవనం లేదని, ఇతర సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ను కోరగా, అందుకు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేస్తామన్నారు.కమిటీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఏ) పాత్రను వివరిస్తూ, హెచ్ఐవి బాధితులుగా మారిన వారి కుటుంబాలలో తలెత్తే సమస్యలు కారణంగా అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తూ బాధితులకు అండగా ఉంటుందని కలెక్టర్కు వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 7,085 హెచ్ఐవి బాధితులు ఏఆర్టి సెంటర్ ద్వారా చికిత్స పొందుతున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.సమావేశంలో ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కామేశ్వర ప్రసాద్, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శేషు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఏ వెంకట్రావు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ ఎల్ మధుసూదన్ రావు, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్ సాక్షి గోపాలరావు, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ రవికుమార్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కమ్యూనిటీ ఛాంపియన్స్ తదితరులు పాల్గొన్నారు.

# జోగి రమేశ్ కు మరో ఝలక్..! కుమారుడికీ పోలీసుల షాక్..?



అమరావతి : ఏపీలో కల్తీ మద్యం కేసులో నిందితుడు జనార్దన్ రావు వాంగ్మూలం ఆధారంగా వైసీపీ మాజీ మంత్రి జోగి రమేశ్ ను అరెస్టు చేసిన పోలీసులు ఇప్పుడు ఆయన కుమారుడు రాజీవ్ కు షాకిచ్చేందుకు సిద్ధమవుతున్నారు. జోగి రమేశ్ ను కల్తీ మద్యం కేసులో నిందితుడిగా చేర్చి పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించే క్రమంలో చోటు చేసుకున్న ఘటనలే ఇందుకు కారణంగా తెలుస్తోంది. దీనిపై ఇవాళ క్లారిటీ రానుంది.కల్తీ మద్యం కేసులో జోగి రమేశ్ ను పోలీసులు నిన్న ఉదయం అరెస్టు చేశారు. అనంతరం ఆయన్ను విజయవాడ భవానీపురం పీఎస్ కు తరలించి సుదీర్ఘంగా విచారించారు. నిన్న రాత్రి వరకూ విచారణ జరిపిన పోలీసులు.. ఆయన్ను వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపర్చి రిమాండ్ కు పంపారు. ఈ సందర్భంగా పోలీసులతో జోగి రమేశ్ కుమారుడు రాజీవ్, ఇతర వైసీపీ శ్రేణులతో కలిసి వాగ్వాదానికి దిగారు. తన తండ్రిని ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నిస్తూ వాదనలు చేశారు.నిన్న ప్రభుత్వ ఆసుపత్రిలో జోగి రమేష్‌ను హాజరు పరిచేందుకు పోలీసులు తీసుకొచ్చారు. అదే సమయంలో ఆయన కుమారుడు రాజీవ్ తనతో పాటు వచ్చిన వైసీపీ అనుచరులతో కలిపి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు వీరిని అడ్డుకున్నారు. దీంతో వాగ్వివాదం మొదలైంది. చివరికి తోపులాట జరగడంతో వైసీపీ శ్రేణులు రెచ్చిపోయాయి. ఆస్పత్రి అద్దాలు, తలుపులు ధ్వంసం చేశారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.ఇప్పటికే కల్తీ మద్యం కేసులో వైసీపీ నేత జోగి రమేశ్ ను, ఆయన సోదరుడు జోగి రామును పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పుడు ఆస్పత్రి ధ్వంసం కేసులో రాజీవ్ పైనా కేసు నమోదు చేస్తే అరెస్టు చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వైసీపీ పెద్దలు రంగంలోకి దిగి ఆరా తీస్తున్నారు.

# పటాన్‌చెరు పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం.. భారీ ఆస్తి నష్టం!

హైదరాబాద్:ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతాల్లో ఒకటైన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో.. ఆదివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్థానిక రూప రసాయనిక్స్ ఫ్యాక్టరీలో రాత్రి 8 గంటల సమయంలో ఒక్కసారిగా భారీ మంటలు చెలరేగడంతో.. స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హైదరాబాద్‌కు సమీపంలోనే ఉన్న ఈ పారిశ్రామిక ప్రాంతంలో . ఇక్కడ వందలాది రసాయన, ఫార్మా, మెకానికల్, ప్యాకేజింగ్ పరిశ్రమలు ఉన్నాయి. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.కాగా ఈ ఫ్యాక్టరీ గత కొన్ని నెలలుగా మూసివేయడంతో ప్రమాదం సమయంలో ఎవ్వరూ అక్కడ లేరని తెలుస్తోంది. దీంతో ప్రాణ నష్టం జరగకపోవడం పెద్ద ఊరటనిచ్చింది. అయితే ఫ్యాక్టరీలో నిల్వ ఉంచిన రసాయన డ్రమ్ములు పేలిపోవడంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. ఈ పేలుడు శబ్దం పటాన్‌చెరు, ఇస్నాపూర్, ముత్తంగి వరకు వినిపించి ప్రజలు బయటకు పరుగులు తీశారు.సమాచారం అందుకున్న వెంటనే పటాన్‌చెరు అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. మొదట మూడు ఫైర్ ఇంజన్‌లతో మంటలను ఆర్పే ప్రయత్నాలు ప్రారంభించగా, తరువాత మరో నాలుగు ఇంజన్‌లు చేరడంతో మొత్తం ఏడు ఫైర్ ఇంజన్‌లు రాత్రంతా పోరాటం చేశాయి. ఫైర్ సిబ్బంది పక్కనే ఉన్న పరిశ్రమలకు మంటలు వ్యాపించకుండా కంట్రోల్ చేయగలిగారు.ఇక జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ స్వయంగా సంఘటనా స్థలాన్ని పర్యవేక్షించారు. మంటలు వ్యాపించకుండా 500 మీటర్ల పరిధిలో భద్రతా బారికేడ్లు ఏర్పాటు చేశారు. పటాన్‌చెరు ఎమ్మెల్యేలు, జిల్లా రెవెన్యూ అధికారులు కూడా అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమిక అంచనా ప్రకారం, దాదాపు కోట్లు రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఫ్యాక్టరీలోని యంత్రాలు, రసాయన డ్రములు, స్టోరేజ్ యూనిట్లు పూర్తిగా కాలిపోయాయి. పక్కనే ఉన్న సితార్ ఫ్లోర్ మిల్కు మంటలు వ్యాపించే అవకాశం ఉన్నప్పటికీ, అగ్నిమాపక సిబ్బంది వేగంగా స్పందించడంతో ప్రమాదం తప్పింది.మొత్తానికి సుమారు ఆరు గంటల పాటు జరిగిన యత్నాల తరువాత మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. అయితే, పొగ వల్ల గాలి నాణ్యత దెబ్బతిన్నదా? రసాయనాల ప్రభావం పరిసర ప్రాంతాలపై ఉందా? అనే అంశాలపై పర్యావరణ శాఖ బృందం పరిశీలన ప్రారంభించింది. ఈ తరహా వరుస ఘటనలతో ప్రభుత్వం పరిశ్రమలలో భద్రతా తనిఖీలు కఠినంగా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఫలితం పై తేల్చేసిన రేవంత్, హైకమాండ్ సీరియస్..!

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పైన అంచనాలు పెరుగుతున్నాయి. మూడు ప్రధాన పార్టీలకు ఈ ఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ ఇక్కడి ఫలితం పైన తేల్చేసారు. ఇక్కడ గెలుపు ప్రభుత్వానికి.. మంత్రులకు కీలకమని స్పష్టం చేసారు. హైకమాండ్ ఈ ఎన్నిక పైన సీరియస్ గా ఉందని.. అందరి పని తీరు పరిశీలిస్తోందని క్లారిటీ ఇచ్చారు. ఈ ఉప ఎన్నికలో మంత్రులు.. పార్టీ నేతలకు దిశానిర్దేశం ఇచ్చిన ముఖ్యమంత్రి... కొత్తగా మరో కమిటీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరోసారి ప్రచారినికి వెళ్లాలని డిసైడ్ అయ్యారు.జూబ్లీహిల్స్ ఫలితం పైన సీఎం రేవంత్ తేల్చేసారు. కాంగ్రెస్ గెలుపు ఖాయమని చెబుతూనే.. ఏ మాత్రం అలసత్వం వద్దని మంత్రులకు స్పష్టం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఓటరు దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ఈ ఎన్నిక ప్రభుత్వానికి, మంత్రులకు కూడా కీలకమేనని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నిక పైన సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో మంత్రులతో విందు సమావేశం నిర్వహించారు.పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు కూడా ఇందులో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో డివిజన్ల వారీగా ప్రచారం, ఇతర కార్యక్రమాలపై సీఎం సమీక్ష జరిపారు. అందరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేయాలని, మంచి మెజారిటీతో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు.కాగా, ఈ సమీక్షలో రేవంత్ కీలక వ్యాఖ్యలు చేసారు. ఉప ఎన్నిక ప్రభుత్వానికి చాలా కీలకమని, మంత్రులంతా సొంత ఎన్నికలా తీసుకుని పనిచేయాలని సూచించారు. ఎవరి పనితీరు ఎలా ఉందన్నది అధిష్ఠానం ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని చెప్పారు. ఉప ఎన్నికలో గెలిచేందుకు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు చేస్తోందని



చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ చేస్తున్న ఆ తప్పుడు ప్రచా రాలను, తప్పుడు సర్వేలను మంత్రులు బలంగా తిప్పి కొట్టాలని సూచించారు.పోల్ మేనేజ్ మెంట్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని.. ప్రతి వంద మంది ఓటర్లకు ఒక బూత్ స్థాయి ఏజెంట్‌ను పెట్టి, పర్యవేక్షించాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారాన్ని సమన్వయం చేసుకునేందుకు కో-ఆర్డినేషన్ కమిటీని నియమించారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి చైర్మన్‌గా, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కో-చైర్మన్‌గా, మరో 14 మంది సభ్యులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఈ కమిటీని ఏర్పాటు చేశారు.

# మృతుల్లో ముగ్గురు అక్కాచెల్లెళ్లు..

## 10 నిమిషాల ఆలస్యం వారి ప్రాణం తీసింది..!



హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఘోర ఆర్టీసీ బస్సు ప్రమాదం ఒక కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచేసింది. తాండూరుకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు దుర్మరణం పాలయ్యారు. ఆదివారం సెలవు ముగియడంతో హైదరాబాద్‌లోని హాస్టల్‌కు బయలుదేరిన వీరు, ట్రైన్ మిస్ అవ్వడంతో బస్సు ఎక్కారు. ఆ పది నిమిషాల ఆలస్యమే వారి ప్రాణాలు తీసింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఇవాళ తెల్లవారుజామున జరిగిన ఘోర ఆర్టీసీ బస్సు ప్రమాదం ఒక కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచేసింది. ఈ దుర్ఘటనలో తాండూరు పట్టణం వడ్డెర గల్లీకి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు దుర్మరణం పాలయ్యారు. వివరాల్లోకి వెళితే.. వడ్డెర గల్లీకి చెందిన ఎల్లయ్య గౌడ్ ప్రైవేట్ ట్రావెల్ ఏజెన్సీ నడుపుతున్నారు. ఆయనకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతి చెందిన వారిలో రెండవ కూతురు తనూష ఎంబీఏ చదువుతోంది, మూడో కూతురు సాయిప్రియ కోఠి ఉమెన్స్ కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్, చిన్న కూతురు నందిని కూడా అదే కాలేజీలో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నారు.ఇటీవల గ్రామం లో ఓ పెళ్లికి హాజరైన వీరు.. ఆదివారం సెలవు కూడా ముగియడంతో తిరిగి హైదరాబాద్‌లోని తమ హాస్టల్‌కు బయలుదేరారు. తొలుత ట్రైన్‌లో వెళ్లాలని ప్రయత్నించగా.. 10 నిమిషాల ఆలస్యంతో ట్రైన్ మిస్ అయ్యింది. దీంతో తండ్రి ఎల్లయ్య గౌడ్ స్వయంగా వారిని తాండూరు ఆర్టీసీ బస్టాండ్‌లో దింపి.. హైదరాబాద్ బస్సు ఎక్కించారు. ఆ పది నిమిషాల ఆలస్యమే వారి ప్రాణాలు పోవటానికి కారణమైంది. వారిని బస్సు ఎక్కించిన కొద్ది నిమిషాల్లోనే ముగ్గురు కూతుళ్లు అనంత లోకాలకు వెళ్లిపోవడంతో ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఎల్లయ్య గౌడ్ పెద్ద కూతురు అనూష వివాహం అక్టోబర్ 17నే జరిగింది. పెళ్లి సంబరాల్లో ఆనందంగా గడిపిన క్షణాలు ఇంకా మరువకముందే.. ఈ ఘోర ప్రమాదం జరగడంతో కుటుంబమంతా తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఆనందోత్సాహాలు నిండిన ఇల్లు ఒక్కసారిగా కన్నీరు, రోదనలతో నిండిపోయింది.ఇక ఇప్పటి వరకు బస్సు ప్రమాదంలో 19 మంది మరణించినట్లు అధికార ప్రకటన వెలువడింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మ్మొత్తం 70 మంది వరకు ప్రయాణికులు ఉండగా.. వారిలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు చేవెళ్లతో పాటు హైదరాబాద్‌లోని పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జరిగిన ఘటనపై సీఎం రేవంత్ సహా పలువురు మంత్రులు విచారం వ్యక్తం చేశారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘటనా స్థలాన్ని పరిశీలించి సహాయక చర్యలకు ఆదేశించారు. మృతుల కుటుంబాలని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.


# ఆరు నెలలు శాంతిగా ఉంటాం.. ప్రజలారా కేంద్రంపై పోరాడండి.. మావోయిస్టు పార్టీ సంచలన లేఖ..



హైదరాబాద్: మావోయిస్టు పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇటీవల పార్టీ కీలక నేతలు లొంగిపోయారు. ఈ నేపథ్యంలో మావోయిస్టు పార్టీ సంచలన ప్రకటన చేసింది. మరో ఆరు నెలల పాటు కాల్పుల విరమణ ప్రకటించింది. గతంలో లాగానే తాము శాంతియుతంగా ఉంటామని వెల్లడించింది. శాంతి కావాలని తెలంగాణ సమాజాం కోరుకుంటోందని చెప్పింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ తెలంగాణ కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖ విడుదలైంది.ఇటీవల మావోయిస్టు పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. కీలక నేతలు లొంగిపోతున్నారు. అంతకుముందు మావోయిస్టు పార్టీ నేతలు మల్లోజుల, ఆశన్న ంహారాష్ట్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు. అనంతరం తెలంగాణ డీజీపీ శవధర్ రెడ్డి సమక్షంలో బండి ప్రకాశ్ లొంగిపోయారు. తాజాగా మావోయిస్టు సునీతక్క ఛత్తీస్‌గఢ్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆయుధాలు వదిలేసి చర్చలకు వచ్చే విషయంలో.. మావోయిస్టు పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న క్రమంలో లొంగుబాటులు ఎక్కువ అవుతున్నాయి. మావోయిస్టుల కాల్పుల విరమణ ప్రతిపాదనను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తిరస్కరించారు. ఈ నేపథ్యంలో పార్టీని కాపాడుకునేందుకు మావోయిస్టులు ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా మరోసారి కాల్పుల విరమణపై సోమవారం (నవంబర్ 3) మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. పార్టీ తెలంగాణ కమిటీ అధికారిక ప్రతినిధి జగన్ పేరిట ఓ లేఖ విడుదల చేసింది. ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్ నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక వర్గాలు శాంతియుత వాతావరణం కొనసాగాలని.. పెద్దఎత్తున ఉద్యమాలు చేశారని జగన్ ఆ లేఖలో పేర్కొన్నారు. "ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించింది. ఈ క్రమంలో గత మే నెలలో మేము 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటించాము. ఈ 6 నెలల కాలంలో అనుకున్న పద్ధతులను మా వైపు నుంచి అమలు చేశాము. శాంతియుత వాతావరణం కొనసాగేలా వ్యవహరించాము. ఇదే శాంతియుత వాతావరణం కొనసాగాలని తెలంగాణ సమాజం కోరుకుంటోంది. కావున ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరో 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటిస్తున్నాము. గతంలో కొనసాగిన విధంగానే తమ వైపు నుంచి శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తాము. ప్రభుత్వం వైపు నుంచి కూడా గతంలో వ్యవహరించిన విధంగానే ఉండాలని కోరుతున్నాము" అని జగన్ లేఖలో వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని మావోయిస్టు పార్టీ అధికారి ప్రతినిధి జగన్ ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న శాంతియుత వాతావరణాన్ని భంగం చేసేందుకు ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. అలాంటి ప్రయత్నాలకు వ్యతిరేకంగా అన్ని పార్టీలు, అన్ని సామాజిక వర్గాలు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు ముక్త కంఠంతో ముందుకు రావాలని.. కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరుతున్నామని చెప్పారు. కాగా ఇంతకుముందు మల్లోజుల, ఆశన్నలను విప్లవ ద్రోహులుగా పేర్కొంటూ మావోయిస్టు పార్టీ ప్రతినిధి అభయ్ పేరిటి లేఖ విడుదల చేసిన విషయం తెలిసిందే.

# ఉదయాన్నే ఉలిక్కిపడ్డ గ్రామం.. మహిళ దారుణ హత్య

ఖమ్మం : జిల్లా ఖమ్మం రూరల్ మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామంలో కుటుంబ కలహాలు విషాదానికి దారి తీశాయి. గునిగంటి మహేష్, అతని భార్య అఖిల విడాకులు తీసుకున్న నేపథ్యంలో.. అఖిల తండ్రి మొటపోతుల వెంకన్న, సోదరుడు మనోజ్‌తో కలిసి గునిగంటి మహేష్ ఇంటిపై దాడి చేశారు. కర్రలు, కత్తులతో వచ్చిన నిందితులు మహేష్‌పై దారుణంగా దాడి చేయగా, అడ్డుకున్న మహేష్ తల్లి నాగమణి (50) అక్కడికక్కడే మరణించింది. మహేష్‌కు తీవ్ర గాయాలు కాగా, ముగ్గురు నిందితులు పోలీసులకు లొంగిపోయారు. దీనికి సంబంధించి పూర్తి వవరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా రూరల్ మండల పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీ, ముత్తగూడెం గ్రామం సోమవారం ఉదయం భారీ కుటుంబ కలహాలు, హత్య వంటి విషాదానికి వేదికైంది. విడాకులకు సంబంధించిన మనస్పర్థలు రక్తపాతం వరకు దారితీశాయి. ముత్తగూడెం గ్రామానికి చెందిన గునిగంటి మహేష్ కు, అదే గ్రామానికి చెందిన మొటపోతుల వెంకన్న కుమార్తె అఖిలతో మూడు సంవత్సరాల క్రితం అంగరంగ వైభవంగా వివాహం జరిగింది. అయితే, గత ఒక సంవత్సరం నుంచి వీరిద్దరి మధ్య గొడవలు తరచూ జరుగుతుండటంతో మనస్పర్థలు తీవ్రమయ్యాయి. పెద్దమనుషులు పలుమార్లు పంచాయితీ చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా



పోయింది.దీంతో మహేష్ కోర్టు ద్వారా విడాకులు తీసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ విడాకుల ప్రక్రియే ఈ ఘోరానికి కారణంగా మారింది. విడాకులు తీసుకున్న నేపథ్యంలో.. అఖిల తండ్రి మొటపోతుల వెంకన్న, ఆమె సోదరుడు మనోజ్, వెంకన్న బావమరిది (అఖిల మేనమామ) అయిన యల్ది వెంకన్న సోమవారం ఉదయం మహేష్ ఇంటికి వచ్చారు. తమ కుమార్తె అఖిలను భార్యగా తిరిగి అంగీకరించాలని మహేష్‌ను కోరగా.. వారి మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. అక్కడి నుంచి వెనుదిరిగిన ముగ్గురు వ్యక్తులు (వెంకన్న, మనోజ్, యల్ది వెంకన్న), వెంటనే రెండు ద్విచక్ర వాహనాలపై కర్రలు, కల్లు గీసే కత్తులు వంటి పదునైన ఆయుధాలతో మహేష్ ఇంటికి తిరిగొచ్చి దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో నిందితులు మహేష్‌ను కత్తితో కడుపులో, వెనుక భాగంలో పొడిచారు. రక్తపు మడుగులో కొట్టుకుంటున్న కుమారుడిని చూసి తల్లి నాగమణి (50) డ్డుకోవడానికి ప్రయత్నించగా.. ఆమెపై కూడా దాడి చేశారు. ఈ దాడిలో నాగమణి అక్కడికక్కడే మరణించింది. స్థానికుల సహాయంతో తీవ్రంగా గాయపడిన మహేష్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మహేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.విషయం తెలుసుకున్న రూరల్ ఎస్హెచ్ఓ, సి.ఐ. ఎం. రాజు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మృతదేహం పోస్టుమార్టం నిమిత్తంజిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు నిందితులైన మొటపోతుల వెంకన్న, మనోజ్, యల్ది వెంకన్నలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు తెలిసింది. అయితే.. కావాలనే పథకం ప్రకారం హత్య చేసి పోలీసులకు లొంగిపోయారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కుటుంబ సమస్యల కారణంగా జరిగిన ఈ హత్య గ్రామంలో విషాదాన్ని నింపింది.

# కేవలం గంటన్నరలో తిరుపతికి వెళ్లొచ్చు..

## ఆ సర్వీస్‌కు రెస్పాన్స్ అదిరింది, సీట్లు ఫుల్



అమరావతి : రాజమహేంద్రవరం నుండి తిరుపతికి కొత్త విమాన సర్వీసు ప్రారంభమైంది. దసరా నుండి నడుస్తున్న ఈ సర్వీస్‌కు మంచి స్పందన లభిస్తోంది. నెల రోజుల్లో 963 మంది ప్రయాణించారు. టికెట్ ధరలపై ఆఫర్లు కూడా ఉన్నాయి. ఈ విమానం తిరుపతితో పాటు హైదరాబాద్‌కు కూడా కనెక్టివిటీని అందిస్తోంది. తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు ఈ విమాన సర్వీస్ ఎంతో సౌకర్యవంతంగా ఉంది. తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులు తిరుపతికి జస్ట్ గంటన్నరలోనే వెళుతున్నారు. దసరా సమయంలో ప్రారంభమైన రాజమహేంద్రవరం టు తిరుపతి కొత్త విమాన సర్వీస్‌కు ప్రయాణికుల నుంచి మంచి స్పందన వచ్చింది. నెల వ్యవధిలో రాజమహేంద్రవరం నుంచి తిరుపతికి 13 సర్వీసులు నడిపితే మొత్తం 548 మంది, మరో 11 మంది పిల్లలు ప్రయాణించారు. తిరుపతి నుంచి రాజమహేంద్రవరానికి నడిచిన 13 విమాన సర్వీసుల ద్వారా 415 మంది ప్రయాణం చేశారు. ఈ నెల వ్యవధిలో మొత్తం 963మంది ప్రయాణించారు.అలయన్స్ ఎయిర్ విమానయాన సంస్థ వారంలో మూడు రోజులు (మంగళ, గురు, శనివారం) విమాన సర్వీసుల్ని నడుపుతోంది. ఈ విమాన సర్వీసుకు ప్రయాణికులను ఆకట్టుకునేందుకు టికెట్ ధరలపై కూడా ఆఫర్ ప్రకటించారు.. ముందు రూ.1,499, అనంతరం మూడు నెలల పాటూ 50శాతం టిక్కెట్లు రూ.1,999లకే టికెట్లు అందిస్తున్నారు. మిగిలిన టిక్కెట్ల ధరను రూ. రూ.4వేలుగా నిర్ణయించారు. రాజమహేంద్రవరం నుంచి బయలుదేరి తిరుపతి వెళ్లిన విమానం.. అక్కడి నుంచి కేవలం 25 నిమిషాల వ్యవధిలో మళ్లీ హైదరాబాద్‌కు వెళుతుంది. ఆసక్తికరంగా ఈ హైదరాబాద్ విమాన సర్వీసుకు 100 మంది ప్రయాణికులు హైదరాబాద్‌కు వెళ్లడం విశేషం. అంటే ఇటు తిరుపతితో పాటూగా హైదరాబాద్‌కు కూడా కనెక్టవిటీ ఉంది.ఈ రాజమహేంద్రవరం-తిరుపతి విమానం వారంలో మూడు రోజులు.. ఉదయం 07:40 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరుతుంది.. ఉదయం 9.25గంటలకు రాజమహేంద్రవరం చేరుకుంటుంది. అనంతరం 25 నిమిషాల తర్వాత తిరుగు ప్రయాణంలో రాజమహేంద్రవరంలో ఉదయం 9.50గంటలకు బయల్దేరుతుంది.. 11.20గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. ఈ కొత్త సర్వీసు ప్రధానంగా తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తులకు ఎంతో ఉపయోగంగా ఉంది. రాజమహేంద్రవరం నుంచి కేవలం గంటన్నరలోనే తిరుపతికి వెళ్లడంతో ప్రయాణికులు ఈ విమానంలో టికెట్లు బుక్ చేసుకుంటున్నారు. రాజమహేంద్రవరం టు తిరుపతి విమాన సర్వీస్ మాత్రమే కాదు.. ఏపీ నుంచి విదేశాలకు, పలు నగరాలకు కొత్త విమాన సర్వీసులు ప్రారంభమైన సంగతి తెలిసిందే. త్వరలోనే మరికొన్ని సర్వీసులు ప్రారంభమవుతాయని భావిస్తున్నారు.

# ఏపీలో కొత్తగా మూడు రైల్వే లైన్లు.. ఈ రూట్‌లో 100 కిలోమీటర్లకుపైగా, చెన్నైకు త్వరగా వెళ్లొచ్చు




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వే ప్రాజెక్టులు ఊపందుకున్నాయి. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్‌తో పాటు, ఏపీకి 26 కొత్త ప్రాజెక్టులు రానున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు మూడు ప్రాజెక్టులు కేటాయించారు. చెన్నై-తిరుపతి, చెన్నై-గూడూరు మార్గాల్లో కొత్త రైల్వే లైన్ల నిర్మాణంపై దృష్టి సారించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రవాణా వ్యవస్థ మెరుగుపడి, ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. డిసెంబర్ నాటికి డీపీఆర్‌లు సిద్ధం చేయాలని నిర్ణయించారు.ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వే ప్రాజెక్టులు పట్టాలెక్కుతున్నాయి. వీటికి తోడు కేంద్రం హైదరాబాద్- చెన్నై హైస్పీడ్ కారిడార్ ఏర్పాటు లక్ష్యంగా అడుగులు వేస్తోంది. బుల్లెట్ రైళ్లను నడిపే దిశగా కసరత్తు జరుగుతుండగా.. అందుకే రైల్వే లైన్ల సంఖ్యను పెంచాలని రైల్వేశాఖ భావిస్తోంది. ఈ ప్రాజెక్టులలో భాగంగా ఏపీకి 26 కొత్త ప్రాజెక్టులు రాగా, ఉమ్మడి చిత్తూరు జిల్లాకు మూడు కేటాయించారు. ఇప్పటికే చెన్నై నుంచి రేణిగుంట వరకు లెవల్ క్రాసింగ్‌ల వద్ద నిర్మాణాలు దాదాపు పూర్తి చేశారు. ప్రస్తుతం ఉన్న రైల్వే ట్రాక్‌లపై సరకు రవాణా రైళ్లు, వేగంగా వెళ్లే హైస్పీడ్ రైళ్లు రెండూ ఒకేసారి వెళ్లడం సాధ్యం కాదని రైల్వే అధికారులు గుర్తించారు. దీనివల్ల రవాణా ఆలస్యం అవుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి, కొత్త రైల్వే లైన్లను నిర్మించాలని నిర్ణయించారు. ఈ కొత్త లైన్ల నిర్మాణం కోసం, ప్రాజెక్టుల వివరాలతో కూడిన డీపీఆర్‌లను సిద్ధం చేయాలని ఉన్నతాధికారులు రైల్వే శాఖకు సూచించారు. ఈ డీపీఆర్‌లను డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని గడువు పెట్టారు. ఈ ప్రాజెక్టుల ద్వారా చిత్తూరు జిల్లా, నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లా రైల్వే రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుంది. చెన్నై- తిరుపతి మార్గంలో అరక్కోణం- రేణిగుంట మధ్య 43 కిలోమీటర్లు పొడవున రైల్వే లైన్లు ప్రతిపాదించారు. కొత్తగా 3 లేదా 4 రైల్వే లైన్లు పెంచాలని భావిస్తున్నారు. ఎందుకంటే చెన్నై నుంచి తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి తిరుపతికి భక్తులు భారీగా తరలివస్తారు. ఈ క్రమంలో రైళ్ల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. అయితే రేణిగుంట నుంచి చెన్నై మార్గంలో అరక్కోణం వరకు సింగిల్ ట్రాక్ మాత్రమే ఉంది. ఈ ట్రాక్‌లోనే యూనిట్, సరకు రవాణా రైళు కూడా నడుస్తున్నాయి. అందుకే కొత్తగా ఈ మూడు రైల్వే లైన్లు నిర్మించాలని నిర్ణయం తీసు కున్నారు.చెన్నై- గూడూరు మార్గంలో గుమ్మడిపూండి- సూళ్లూరుపేట మధ్య 18.40 కిలోమీటర్లు కొత్త రైల్వే లైన్లు ప్రతిపాదించారు. అలాగే సూళ్లూరుపేట- గూడూరు మధ్య 55 కిలోమీటర్లు 3 లేదా 4 రైల్వే లైన్లు నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. కొత్తగా ఈ మూడు రైల్వే లైన్లకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి రైల్వే అధికారులకు సమర్పించనున్నారు. రైల్వే అధికారుల నుంచి గ్రీన్‌సిగ్నల్ రాగానే ఈ మూడు రైల్వే లైన్ల పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. ఈ రైల్వే లైన్లు పూర్తయితే చెన్నైకు త్వరగా వెళ్లొచ్చని భావిస్తున్నారు. అలాగే చెన్నై వైపు వెళ్లేందుకు రైళ్ల సంఖ్యను కూడా పెంచే అవకాశం ఉంది అంటున్నారు.

# ప్రజలకు పండగే.. ఆ భూములకు త్వరలోనే సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్లు కూడా చేసుకోవచ్చు!



అమరావతి : గత ప్రభుత్వంలో డీపట్టా భూములకు ఫ్రీహోల్డ్ సర్టిఫికెట్ల జారీ వ్యవహారం ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. మంత్రివర్గ ఉపసంఘం చర్చల తర్వాత, కొన్ని షరతులతో సర్టిఫికెట్లు జారీ చేసేందుకు ఆమోదం తెలిపినట్లు సమాచారం. విశాఖలో జరిగిన అక్రమాల ఆరోపణల నేపథ్యంలో ఈ ప్రక్రియ నిలిచిపోయింది. త్వరలోనే ఈ భూములపై సానుకూల నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో డీపట్టా భూములకు ఫ్రీహోల్డ్ సర్టిఫికెట్ల జారీ అంశం ఇప్పుడు తెరపైకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఫ్రీ హోల్డ్ భూములకు సర్టిఫికెట్లకు సంబంధించి ఇటీవల మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది. సర్టిఫికెట్ల జారీపై త్వరలో నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ మేరకు పట్టా పొందిన రైతులు సాగు చేసుకునే భూములకు ఫ్రీహోల్డ్ సర్టిఫికెట్లు జారీ చేసే అవకాశం ఉంది అంటున్నారు. కూటమి ప్రభుత్వం ఈ భూముల అంశంపై విచారణ ప్రారంభించడంతో ఏడాదిగా రిజిస్ట్రేషన్లు, ఇతర ప్రక్రియ ఆగిపోయింది. తాజాగా మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో చర్చించడంతో షరతులతో సర్టిఫికెట్ల జారీకి అనుమతి వచ్చిందంటున్నారు. విశాఖపట్నంలో గత ప్రభుత్వ హయాంలో 2023 డిసెంబర్ నుంచి 2024 జనవరి వరకు దాదాపుగా 625 ఎకరాల పట్టా భూములను ఫ్రీహోల్డ్ చేశారట. వీటిలో 126 ఎకరాలకు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయగా.. ఈ భూముల విషయంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు రావడంతో అధికారులు వెనక్కు తగ్గారు. ఆ తర్వాత 2024 ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై.. కోడ్ అమల్లోకి రావడంతో ఈ భూములకు సంబంధించి ప్రక్రియ ఆగిపోయింది. ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఫ్రీహోల్డ్ సర్టిఫికెట్ల జారీపై విచారణ చేపట్టింది.. ఈ భూముల రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిపివేసింది. విశాఖపట్నానికి సమీపంలో ఉన్న నాలుగు మండలాల్లో ఫ్రీహోల్డ్ అంశంపై అధికారులు విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. దీంతో మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి కొన్ని ప్రత్యేక షరతులతో ఫ్రీహోల్డ్ భూములకు సర్టిఫికేట్లు జారీ చేయడానికి ఆమోదం తెలిపారట. అధికారులు ఆ తర్వాత చర్యలు తీసుకోనున్నారు. విశాఖ పట్నం జిల్లాలో ఫ్రీహోల్డ్ భూములకు సర్టిఫికెట్ల జారీపై అధికారులు మరోసారి దృష్టి సారించాల్సిన అవసరం ఉందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. సర్టిఫికెట్ల జారీకి సంబంధించి మరోసారి పరిశీలించాలనే డిమాండ్ ఉంది. కొందరు రైతుల నుంచి భూములు కొనుగోలు చేశారని.. అలాంటి భూములకు సర్టిఫికెట్ల జారీ విషయంలో మళ్లీ పరిశీలన చేయాలంటున్నారు. ఫ్రీహోల్డ్ సర్టిఫికె ట్లను జారీ చేసేటప్పుడు అధికారులు చాలా జాగ్రత్తగా ఉండాలి అంటున్నారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనల వల్ల ఈ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని భావిస్తున్నారు. లేకపోతే మళ్లీ వివాదాలు జరిగే అవకాశం ఉందంటున్నారు. అప్పుడు భూముల కొనుగోలు, అమ్మకాల ప్రక్రియలో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదంకూడా ఉంది అంటున్నారు. ఫ్రీహోల్డ్ అంటే భూమిపై పూర్తి హక్కులు కలిగి ఉండటం. ఆ భూమిని ఎవరైనా కొనవచ్చు, అమ్మవచ్చు, లేదా వారసత్వంగా ఇవ్వవచ్చు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఫ్రీహోల్డ భూములపై త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందంటున్నారు. స్థానిక పరిస్థితుల్ని బట్టి కూడా నిర్ణయాలు ఉంటాయని భావిస్తున్నారు.

# టెక్ కంపెనీల్లో ఏం జరుగుతోంది? లక్షకు పైగా ఉద్యోగుల తొలగింపు.. సంచలన రిపోర్ట్



అమరావతి : టెక్నాలజీ రంగంలో ఉద్యోగాల కోతలు భారీగా జరుగుతున్నాయి. కరోనా మహమ్మారి తర్వాత కాస్త కోలుకున్నట్లు కనిపించినా ఉద్యోగులను తొలగించే ప్రక్రియ మాత్రం కొనసాగుతుండడం ఆందోళన కలిపిస్తోంది. ఈ 2025లో దిగ్గజ టెక్ కంపెనీలన్నీ కలిసి 1 లక్ష మందికి పైగా తమ ఉద్యోగులను తొలగించినట్లు ఓ నివేదిక వెల్లడించింది. అమెజాన్, ఇంటెల్, నెస్లే, టీసీఎస్ వంటి కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. మరి వాటి వివరాలు తెలుసుకుందాం.ప్రపంచంలోని అతిపెద్ద కంపెనీలు ప్రస్తుతం వ్యయ నియంత్రణ చర్యల్లో నిమగ్నమయ్యాయి. టెక్ దిగ్గజ కంపెనీల నుంచి దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఆర్థిక సంస్థలూ ఇందులో ఉండడం గమనార్హం. టెక్ రంగంలో ఉద్యోగాల తొలగింపులు కొనసాగుతూనే ఉన్నాయి. వేలాది మంది ఉపాధి కోల్పోతున్నారు. ఈ 2025లోనే లక్ష మందికి పైగా ఉపాధి కోల్పోయినట్లు లేఆఫ్స్.ఎఫ్‌వైఐ నివేదిక తెలిపింది. ఇటవలే జరిగిన పరిణామాలను పరిశీలించిన ఈ టెక్ వెబ్‌సైట్ 2025లో మొత్తం 218 కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకున్నట్లు నివేదికలో పేర్కొంది. మొత్తంగా ఈ ఏడాదిలో 1,12,732 మంది ఉద్యోగులు లేఆఫ్స్‌కి గురైనట్లు పేర్కొంది.నివేదిక ప్రకారం.. చాలా కంపెనీలు కరోనా మహమ్మారి తర్వాత వ్యాపారంలో మార్పులు చేయడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు మారడం, క్లౌడ్ సేవలు, లాభదాయకత వంటి అంశాలపై దృష్టి పెట్టాయి. వాటితో పాటు ఆర్థిక వృద్ధి మందగమనం ఉద్యోగులను తొలగించేందుకు కారణమైనట్లు తెలుస్తోంది. దీంతో సిలికాన్ వ్యాలీ నుంచి బెంగళూరు వరకు చాలా కంపెనీలు ఉద్యోగుల తొలగింపులు చేపట్టాయని నివేదిక తెలిపింది. ఈ ఏడాది ఇంటెల్ సంస్థ అత్యధికంగా 24,000 మందిని ఉద్యోగం లో నుంచి తీసేసింది. ఇది ఇంటెల్ కంపెనీ మొత్తం ఉద్యోగుల్లో 22 శాతానికి సమానం. ఇక ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ 14000 మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించింది. మైక్రోసాఫ్ట్, మెటా, గూగుల్ సైతం భారీ స్థాయిలో లేఆఫ్స్ చేపట్టింది.యూనైటెడ్ పార్సిల్ సర్వీస్ కంపెనీ ఈ ఏడాది భారీగా ఉద్యోగులను తొలగించింది. వ్యాపార పునర్వ్యవస్థీకరణ ప్రణాళికల్లో భాగంగా దాదాపు 48 వేల మంది తొలగిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఇందులో 34 వేల ఆపరేషనల్ జాబ్స్, డెలివరీ డ్రైవ్స్ ఉన్నాయి. ఇక 14 వేల మంది మేనేజ్మెంట్ రోల్స్ ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నట్లు తెలిపాయి. అమెజాన్ సంస్థ 30 వేల మంది ఉద్యోగులను తొలగించే ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం.దేశీయ అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టీసీఎస్ జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో దాదాపు 20 వేల మంది ఉద్యోగులను తొలగించినట్ల సమాచారం. అయితే, అధికారికంగా 2 శాతం (12000) మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కానీ, టీసీఎస్‌పై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. అంతకు మించి ఉద్యోగులను తొలగిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. కేంద్ర కార్మిక శాఖకు సైతం ఫిర్యాదు చేయడం గమనార్హం. అయితే, మైక్రోసాఫ్ట్ ఏఐ విభాగంలో నియామకాలు చేపడుతుందని ఆ కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ఇటీవలే ప్రకటన చేయడం ఊరట కల్పించే విషయంగా చెప్పవచ్చు. ఇప్పటికైనా పరిస్థితులు మారతాయేమో వేచి చూడాల్సిందే.

# ఏపీలో రికార్డ్ జీఎస్టీ వసూళ్లు.. ఎన్ని వేల కోట్లంటే..



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది అక్టోబర్‌లో రికార్డ్ జీఎస్టీ వసూళ్లు వచ్చాయి. కతేడాదితో పోలిస్తే.. నెట్ జీఎస్టీ వసూళ్లు 8.77 శాతం ఎక్కువగా వచ్చాయి. అయితే మొత్తంగా అక్టోబర్‌లో గ్రాస్ జీఎస్టీ కలెక్షన్లలో 9 శాతం క్షీణత కనిపించింది. ఇక దేశవ్యాప్తంగా సగటున 4.6 శాతం వృద్ధి నమోదైంది. సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చిన సవరించిన జీఎస్టీ రేట్లతో పన్నులు గణనీయంగా తగ్గాయి. అయినా దేశవ్యాప్తంగా వసూళ్లను పెరగడం గమనార్హం. తెలంగాణలో జీఎస్టీ వసూళ్లలో 10 శాతం వృద్ధి కనిపించింది.సవరించిన జీఎస్టీ రేట్లు సెప్టెంబర్ 22వ తేదీ నుంచే అమలులోకి వచ్చిన సంగతి తెలిసిందే. కొత్త రేట్లను అమలు చేసిన క్రమంలో వస్తువుల ధరలు దిగివచ్చాయి. కొన్ని వస్తువులపై జీఎస్టీని పూర్తిగా తొలగించారు. అంటే ఇలాంటి వస్తువులపై పన్ను కట్టాల్సిన అవసరం ఉండదు. అయితే దీనివల్ల ప్రభుత్వానికి పన్నులు తగ్గుతాయని.. నష్టాలు కూడా వచ్చే అవకాశం ఉందని అంచనాలు వేశారు. అయితే జీఎస్టీ పన్ను రేట్లు తగ్గినా.. వసూళ్లు మాత్రం దూసుకెళ్లాయి. దేశవ్యాప్తంగా 4.6 శాతం వృద్ధి నమోదైంది. తెలంగాణలోనూ ఈ వసూళ్ల దూకుడు కనిపించింది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ నెలలో రికార్డు స్థాయిలో నెట్ జీఎస్టీ వసూళ్లు వచ్చాయి.జీఎస్టీ శ్లాబ్ రేట్ల సవరణ తర్వాత దేశవ్యాప్తంగా రెండు శాతం వృద్ధి నమోదైంది. ఏపీలో వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు అక్టోబరు నెలలో 9 శాతం క్షీణించాయి. నెట్ జీఎస్టీ మాత్రం 8.77 శాతం వృద్ధి సాధించింది. ఇదే సమయంలో తెలంగాణలో 10 శాతం, తమిళనాడులో 4 శాతం పెరుగుదల కనిపించింది. దేశవ్యాప్తంగా 2025 అక్టోబర్ నెలలలో రూ. 1,96 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. ఇది గతేడాది కంటే 4.6 శాతం ఎక్కువ. తెలంగాణలో గతేడాది రూ. 5,211 కోట్ల కంటే 10 శాతం వృద్ధితో రూ. 5,726 కోట్ల వసూళ్లు వచ్చాయి.ఆంధ్రప్రదేశ్‌లో గతేడాది సాధించిన గ్రాస్ జీఎస్టీ వసూళ్లు రూ. 3,815 కోట్ల కంటే 9 శాతం తగ్గి రూ. 3,490 కోట్లకు చేరాయి. కాగా 2025 ఏప్రిల్%-% అక్టోబరు మధ్య ఆంధ్రప్రదేశ్‌లో జీఎస్టీ వసూళ్లు తగ్గాయి. గత ఏడాది కంటే కేవలం 2.7 శాతం పెరిగి.. రూ.27,059 కోట్లకు పరిమితమయ్యాయి. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా సగటున 7.8 శాతం వృద్ధి నమోదు కావడం గమనార్హం. అక్టోబర్ నెలలో ఇన్ని వసూళ్లు సాధించడం 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చిన నుంచి ఇది రెండోసారి అని ఏపీ చీఫ్ కమిషనర్ ఆఫ్ ట్యాక్సెస్ బాబు అహ్మద్ తెలిపారు. నెట్ జీఎస్టీ వసూళ్లు గతేడాది కంటే.. 8.77 శాతం పెరిగి రూ. 3021 కోట్లు వచ్చినట్లు చెప్పారు. ఇక 2025 అక్టోబర్‌లో రాష్ట్ర జీఎస్టీ వసూళ్లు రూ. 1,247 కోట్లకు చేరాయని చెప్పారు. గతేడాదితో పోలిస్తే 6.20 శాతం ఎక్కున అని చెప్పారు. 2023తో పోలిస్తే ఇది 13.42 శాతం ఎక్కువ అని చెప్పారు. దీంతో పాటు 2025 అక్టోబర్‌లో రాష్ట్రానికి రూ. 1,773 కోట్ల ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ సెటిల్‌మెంట్ వచ్చినట్లు తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఇది 10.65 శాతం అధికం అని వెల్లడించారు.

# Couple Killed, Two Injured as Ambulance Rams Motorbikes Near Richmond Circle

A late-night road accident in Bengaluru's Richmond Circle area turned fatal after an ambulance lost control and rammed into three motorcycles waiting at a red light. The incident, which occurred around 11 p.m. on Saturday, left two people dead and two others critically injured. According to police, the deceased were identified as Ismail (40) and his wife Sameen Banu, who were riding a scooter. Both died on the spot after suffering severe injuries. The other two victims sustained critical injuries and were rushed to a nearby hospital, where they remain in serious condition.The ambulance driver, identified as Shankar, has been detained by Wilson Garden Traffic Police. A case has been registered against him under



relevant sections of the Bharatiya Nyaya Sanhita (BNS) and Motor Vehicles Act for rash and negligent drivingAnoop Shetty, DCP (Traffic, West Bengaluru), confirmed, "An FIR has been registered against the driver. The vehicle has been seized, and further investigation is underway to determine the exact cause of the accident."

## Nara Lokesh Explains Cause of Srikakulam Temple Stampede, Says 'Person on Top Tripped'



Nine people lost their lives and several were injured after a stampede broke out at the Venkateswara Swamy Temple in Srikakulam, Andhra Pradesh, during Ekadashi celebrations. State minister Nara Lokesh said that a sudden surge of devotees and poor crowd control led to the chaos that turned fatal.Speaking to reporters, Nara Lokesh explained that an unexpected rise in the number of visitors created panic inside the temple premises. The management, overwhelmed by the crowd, shut the entry point to control movement, but devotees then tried to exit through another route, resulting in suffocation and confusion."At 11.30 am, because there was an unknown amount of rush, the entry point was closed. Many people who attended felt that they could use the exit route. That created a lot of suffocation. The entry has steps, so the person on the top tripped and fell; this resulted in a cascading effect. Also, the queue planners were not prepared for such a crowd," Lokesh said.Ramaphosa Dares to Bet Trump - 'No Genocide': Shocking LIVE Evidence Leave Him Silent in Front of All He added that most of the victims were women and shared details of the immediate response coordinated through a real-time governance group. "We have a WhatsApp group for real-time governance, which also has the disaster management minister. We reached out to the Home Minister. From there, we coordinated the entire rescue operation. We worked exceptionally hard to save as many lives as possible," he noted.The Andhra Pradesh government stated that nearly 15,000 people had gathered at the temple when the incident took place. The situation spiraled out of control as devotees surged forward once the temple gates opened, leading to panic and a deadly stampede.Srikakulam SP KV Maheswara Reddy said structural limitations worsened the situation. "There is only one entry and exit. The incident occurred due to the collapse of an iron grill near the steps. The public, in fear, thought that something was falling and panicked," he explained.Officials have since begun an inquiry into whether safety protocols and crowd-control measures were adequately followed at the privately run temple.The tragedy drew strong criticism from YSR Congress Party chief and former chief minister YS Jagan Mohan Reddy. Expressing sorrow over the deaths, he accused the state government of repeated lapses in managing large gatherings."This repeated loss of innocent lives reflects the inefficiency of Chandrababu Naidu's administration," Reddy said. He recalled earlier stampede incidents, including those during Vaikuntha Ekadasi in Tirupati and at the Simhachalam temple, where several devotees had lost their lives.Following the Srikakulam tragedy, authorities have initiated a comprehensive review of temple safety measures across Andhra Pradesh. The state disaster management team and local police are expected to submit a report suggesting stricter crowd management rules and infrastructure upgrades at major religious sites.As devotees continue to mourn the loss of lives, questions remain about accountability and the lack of preventive systems that could have averted yet another tragedy during a sacred festival.

## Rangareddy Accident: Telangana RTC Bus-Truck on Hyderabad–Bijapur Highway Collision Claims 17 Lives


At least 17 people were killed and seven others injured in a tragic road accident near Mirjaguda in Chevella, Rangareddy district of Telangana, on Monday morning. The incident occurred when a gravel-laden truck collided with a Telangana State Road Transport Corporation (TGSRTC) bus travelling from Tandur to Chevella, causing the truck to overturn and spill gravel onto the passengers.The impact of the crash was so severe that the truck overturned, spilling gravel onto the bus, trapping and injuring several passengers inside.Chevella ACP B. Kishan confirmed that 16 individuals, including the truck driver and multiple bus passengers, died on the spot. Another succumbed to injuries later, taking the total death toll to 17.Rajendranagar DCP Yogesh Goutam revealed that preliminary findings indicated the truck was in its proper lane, though investigators are probing whether the driver was attempting to overtake or had lost control of the vehicle.The Telangana Chief Minister's Office posted on X (formerly Twitter) that Chief Minister Revanth Reddy expressed deep sorrow over the loss of lives. He directed officials to immediately reach the accident site and carry out relief and rescue operations. The CM also ordered that all injured be shifted to Hyderabad hospitals for advanced medical treatment and sought regular updates on their condition.IT and Industries Minister Duddilla Sridhar Babu expressed shock over the tragic incident and convened a teleconference with senior officials. He instructed them to ensure swift rescue efforts and oversee the relief work personally.The minister also directed health officials to provide the best possible medical care to those admitted at Chevella Government Hospital. He further urged authorities to reassure families



of the victims and keep them informed about their relatives' health status.The Chevella Police confirmed that there were around 40 passengers aboard the RTC bus at the time of the accident. Emergency teams, including police and local rescue personnel, were dispatched to the site to retrieve trapped passengers and transport the injured to nearby hospitals.Traffic on the Bijapur highway was diverted as cranes and ambulances cleared the wreckage and managed the chaotic scene.

## Second Airport Sites Near Bengaluru Under AAI Review: Bannerghatta Forest and HAL Airspace Pose Hurdles

The Airports Authority of India (AAI) has submitted a pre-feasibility report to the Karnataka government on the proposal for Bengaluru's second international airport. The report points out several major challenges that need to be resolved before any site can be approved.AAI studied three possible locations for the new airport - a 4,800-acre and a 5,000-acre site near Harohalli on Kanakapura Road, and a 5,200-acre site near Nelamangala on Kunigal Road. The report doesn't select or reject any location but lists the difficulties that come with each.The report highlights that all three proposed sites are close to the Bannerghatta Hill range. Officials say this could pose a safety issue during aircraft takeoff and landing, and detailed aeronautical studies will be required. AAI noted that the terrain, especially near Nelamangala and



Kunigal, is rocky and uneven. This would mean major land-leveling work, pushing up the construction cost significantly.Another challenge is that all the shortlisted sites fall under Hindustan Aeronautics Limited's (HAL) airspace. A flexible airspace agreement will be needed between civil and defence aviation authorities to manage both operations safely. Minister for Large and Medium Industries M.B. Patil said the AAI report is neutral and meant only for reference. "Each location has its own pros and cons. We will conduct our own detailed technical and financial studies before taking a final call," he said.The government also plans to consult major infrastructure and aviation experts before involving private developers.Bengaluru's Kempegowda International Airport has seen rapid passenger growth, crossing its design capacity. A second airport is being considered to handle future traffic, expected to double in the next decade. However, the AAI report shows that finding suitable land within the 100-120 km radius around Bengaluru won't be easy - and the project could face environmental, financial, and airspace-related hurdles before it takes off.

# Afghanistan Earthquake: 6.3 Magnitude Quake Kills 7, Injures Over 150 in Mazar-e Sharif

At least seven people have died after a powerful 6.3 magnitude earthquake struck Afghanistan on Monday morning. According to Reuters, citing the local health directorate, more than 150 people have been injured in the quake that hit the northern city of Mazar-e Sharif.As rescue operations continue in one of Afghanistan's largest cities, officials have warned that the death toll could rise further as more people are pulled from the debris.Initial reports suggested the magnitude was 6.2 on the Richter scale. However, the United States Geological Survey (USGS) later confirmed the magnitude at 6.3. The USGS also issued an orange alert in its PAGER system, indicating that "significant casualties are likely and the disaster is potentially widespread."The earthquake struck at a depth of about 28 kilometers (17.4 miles) near Mazar-e Sharif, a city with a population of roughly 523,000. Local authorities reported that rescue teams were working in affected areas, though the full extent of the damage remains unclear.Social media has been flooded with visuals showing the aftermath of the quake. CCTV footage from a home in Mazar-e Sharif went viral after capturing the terrifying moment the tremors began. CCTV footage shows the moment a strong M6.3 earthquake struck Mazar-e-Sharif, Afghanistan, a short while ago. pic. twitter. com/NX0o04Ggi5Videos shared online also show emergency workers and local residents joining hands to rescue people trapped under rubble. In one clip circulating on X, rescuers can be seen pulling what appeared to be dead bodies from the debris while continuing to search for survivors.



## Trump-Xi Talks In South Korea Mark Thaw In Tensions—But at What Cost For Taiwan?


The leaders of China and the United States met face-to-face for the first time in over six years during the 32nd APEC Economic Ministers' Meeting held in South Korea on 30 October. The much-anticipated meeting between President Donald Trump and President Xi Jinping, which lasted under two hours at Gimhae Air Base in Busan, marked a significant diplomatic moment-but also raised concerns over the U.S. stance on key geopolitical issues, especially Taiwan.While the dialogue was seen as a positive development, critics have questioned the Trump administration's handling of China. During the meeting, Xi praised Trump for promoting "world peace," offered to purchase more American products, and announced a temporary reprieve on rare earth export restrictions.However, analysts noted that China made minimal concessions, while the U.S. appeared to step back first by easing tariff pressures. Xi also hinted at more commercial cooperation in the future, effectively securing a truce in the ongoing trade war. Notably, Trump admitted Taiwan "never came up" during the discussion - a statement that drew immediate concern from foreign policy experts.This omission came even as Beijing ramped up a propaganda campaign against Taiwan before the APEC summit. China's Taiwan Affairs Office warned that it "will not rule out force" to prevent Taiwanese independence, while Beijing revived "Taiwan's Restoration Day" (25 October), commemorating Japan's 1945 surrender in Taiwan - a symbolic move aimed at reinforcing China's sovereignty claims. Taipei condemned the act as an attempt to "belittle our country" and "fabricate claims that Taiwan belongs to the PRC."Although Taiwan was avoided, the war in Ukraine was a key topic. Xi stated that "China and the U.S. must shoulder their responsibilities as major powers" and "work together for the good of both nations and the world."Meanwhile, experts warned that China's military actions near Taiwan have intensified. According to K. Tristan Tang, Associate Fellow at the Research Project on China's Defence Affairs, Beijing's PLA (People's Liberation Army) has escalated air and naval operations around Taiwan throughout 2025, signaling a shift from politically motivated drills to a sustained military presence.Tang noted record-high incursions across the median line, expanded joint combat patrols, and long-range drone missions encircling Taiwan - even during the typically calm Lunar New Year period. This, he said, highlights Beijing's focus on operational dominance and combat readiness, rather than symbolic political gestures.Tang urged global policymakers to "recalibrate assessments" and focus on the PLA's "expanding operational footprint and long-term ambitions" rather than political rhetoric.Separately, U.S. Secretary of War Pete Hegseth met Chinese Defence Minister Admiral Dong Jun on 31 October in Kuala Lumpur, following a virtual meeting in September. Hegseth described the talk as "constructive," emphasizing the need to maintain a balance of power in the Indo-Pacific and voicing concerns over China's activities in the South China Sea and around Taiwan.His use of the phrase "balance of power" appeared to acknowledge China as a near-peer competitor to U.S. military strength in the regionIn September, Lieutenant General Douglas Schiess, Commander of U.S. Space Forces - Space, warned of China's expanding space capabilities. With over 1,189 satellites in orbit as of mid-2025-a 927% increase since 2015-China is developing a "space kill chain" to target U.S. military assets. Schiess cautioned that China's "counter-space capabilities" could threaten U.S. dominance in intelligence, surveillance, communication, and targeting.Despite these concerns, Hegseth claimed that relations between the U.S. and China "have never been better." He and Xi both publicly called for "peace through strength, mutual respect, and positive relations."Hegseth announced plans to establish military-to-military communication channels to prevent conflicts - though past experience suggests China often cuts such communication lines when tensions rise. During Trump's first term (2017-2021), most of the 90 communication channels between Washington and Beijing lay dormant, and Beijing later suspended all military contact after Nancy Pelosi's visit to Taiwan.At the same ADMM+ meeting, the U.S. and the Philippines announced the creation of Task Force Philippines, a new joint military coordination body. According to the U.S. Indo-Pacific Command, the unit will enhance cooperation, humanitarian response, and defense readiness, without establishing new combat bases.This move follows China's aggressive actions against Philippine vessels and law enforcement agencies in the South China Sea, especially near Second Thomas Shoal.

## Donald Trump Says Pakistan Testing Nuclear Weapons, Urges US to Resume Tests: Report




In a strong statement on global nuclear activities, US President Donald Trump claimed that Pakistan is among several countries actively testing nuclear weapons. His comments have reignited debate about whether the United States should restart its own nuclear testing program after more than three decades.Trump emphasized that while nations such as Russia, China, North Korea, and Pakistan continue to conduct nuclear tests, the United States has refrained from doing so for years. He said the time had come for the US to follow suit."Russia's testing and China's testing, but they don't talk about it. We're an open society. We're different. We talk about it. We have to talk about it because otherwise you people are going to report. They don't have reporters that are going to be writing about it," Trump said in an interview with CBS News."We're going to test because they test and others test. And certainly North Korea's been testing. Pakistan's been testing," he added.Trump asserted that the US does not "necessarily know" where these powerful nations conduct their tests but maintained that the evidence of underground activity exists. "They test way under underground where people don't know exactly what's happening with the test. You feel a little bit of a vibration. They test and we don't test. We have to test," Trump remarked.Trump's remarks came in response to questions about his administration's consideration of resuming nuclear detonations, following Russia's reported trials of advanced nuclear-capable systems, including the Poseidon underwater drone."You have to see how they work. The reason I'm saying testing is because Russia announced that they were going to be doing a test. If you notice, North Korea is testing constantly. Other countries are testing. We're the only country that doesn't test. And I don't want to be the only country that doesn't test," Trump said.He also asserted that the US holds a significant nuclear advantage over other nations. "We have enough nuclear weapons to blow up the world 150 times," Trump declared. "Russia has a lot of nuclear weapons, and China will have a lot. They have some. They have quite a bit."Trump mentioned that he had previously discussed denuclearisation with Russian President Vladimir Putin and Chinese President Xi Jinping but emphasized the need for preparedness amid global nuclear advancements.Following Trump's comments, US Energy Secretary Chris Wright clarified that the proposed testing would not involve nuclear explosions at this stage. This was the first official clarification from the Trump administration after the president had earlier said he had "instructed the Department of War to start testing our nuclear weapons on an equal basis.""I think the tests we're talking about right now are system tests. These are not nuclear explosions. These are what we call non-critical explosions," Wright explained in an interview with Fox News.He added that the tests would involve "all the other parts of a nuclear weapon to make sure they deliver the appropriate geometry and set up the nuclear explo sion."According to Wright, the upcoming system tests would be conducted on newer systems to ensure that replacement nuclear weapons are more efficient and reliable than previous ones.Trump's statements are likely to stir diplomatic reactions, particularly from nuclear-armed nations. His assertion that Pakistan and other countries are conducting tests could draw scrutiny from international watchdogs monitoring nuclear activities. The potential US return to testing could also have major implications for global arms control agreements.

## Entering U.S.? Ready To Pay $1000 Fee?




The kind of immigration policies and new regulations that Donald Trump has been bringing in his second tenure as the President of the United States is becoming incomprehensible these days.The US Citizenship and Immigration Services recently issued notices mentioning a $1,000 parole entry fee, creating widespread panic among immigrants. The Depa rtment of Homeland Security announced the rule on October 16, 2025, requiring the fee for certain immigration programs.However, many green card holders also received these notices by mistake, leading to confusion. Immigration experts clarified that Legal Permanent Residents (LPRs) are not required to pay this fee. The charge applies only to applicants under asylum, Temporary Protected Status or Deferred Action for Childhood Arrivals Experts believe USCIS mistakenly included individuals who had previously used Advance Travel Parole before obtaining green cards. This bulk mailing caused unnecessary fear among immigrants.Those who already have green cards can ignore the notice. But applicants with pending Form I-485 cases are advised to consult immigration lawyers and regularly check their USCIS online accounts for updates.The incident highlights the need for better communication from USCIS to avoid confusion. Many recipients expressed frustration over the misleading notices, emphasizing that such administrative errors can create stress and distrust among immigrants navigating complex visa and residency processes.







# చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్: "లేడీ కెప్టెన్ కూల్" రికార్డు!




ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో భారత మహిళల జట్టు సాధించిన చారిత్రక విజయాన్ని రాబోయే తరాలు గుర్తుంచుకుంటాయి. 1983లో కపిల్ దేవ్ నాయకత్వంలో పురుషుల జట్టు సాధించిన అద్భుతాన్ని హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత మహిళల జట్టు పునరావృతం చేసింది. ఈ విజయంతో హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా ఓ అరుదైన ప్రపంచ రికార్డును నెలకొల్పింది.మహిళల క్రికెట్ చరిత్రలో హర్మన్‌ప్రీత్ కౌర్ వన్డే అంతర్జాతీయ ప్రపంచ కప్‌ను గెలిచిన అత్యధిక వయస్సు గల కెప్టెన్‌గా చరిత్ర సృష్టించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ 36 సంవత్సరాల, 239 రోజుల వయస్సులో ఈ అద్భుతమైన విజయాన్ని సాధించింది. మహిళల క్రికెట్‌లో ఏ కెప్టెన్ కూడా ఇంత ఎక్కువ వయస్సులో ప్రపంచ కప్‌ను గెలుచుకోలేదు.మహిళల ప్రపంచ కప్ 2025లో హర్మన్‌ప్రీత్ తన బ్యాటింగ్‌తో కూడా జట్టుకు అండగా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో హర్మన్?ప్రీత్ కౌర్ 9 మ్యాచ్‌లలో 8 ఇన్నింగ్స్‌లలో 32.50 సగటుతో మొత్తం 260 పరుగులు చేసింది. ఆమె స్ట్రైక్ రేట్ 89.04గా ఉంది. ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచ్‌లలో అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణిగా ఆస్ట్రేలియాకు చెందిన బెలిండా క్లార్క్ రికార్డును కూడా హర్మన్‌ప్రీత్ అధిగమించింది.చారిత్రక విజయం తర్వాత హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడింది. "ఇది ఒక గొప్ప విజయం, ఈ ఘనత మొత్తం జట్టు కృషికి దక్కుతుంది. బీసీసీఐ, సహాయక సిబ్బంది జట్టుపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు. ఇది ముగింపు కాదు, మొదలు మాత్రమే. వచ్చే ఏడాది మరో ప్రపంచ కప్ ఉంది, ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఉంది. మేము మా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలనుకుంటున్నాము." అని ఆమె అన్నారు.ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ ఈ విజయాన్ని 1983లో పురుషుల జట్టు కపిల్ దేవ్ నాయకత్వంలో సాధించిన ప్రపంచ కప్ విజయంతో పోల్చారు. "భారత మహిళల క్రికెట్‌కు ఇది ఒక చిరస్మరణీయమైన రోజు. 1983లో పురుషుల జట్టు సాధించిన ఘనతను భారత మహిళలు ముంబైలో పునరావృతం చేశారు. ఈ చారిత్రక విజయం దేశంలో మహిళల క్రికెట్‌కు భారీ ప్రోత్సాహాన్ని ఇచ్చి, కొత్త శిఖరాలను చేరుకునేలా చేస్తుంది." అని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ స్పష్టం చేశారు.

# కప్ అందించిన క్యాచ్..!

మన అతివల ఆట అంబరాన్ని తాకింది. 47 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. ఆకాశమంత అంచనాలతో బరిలోకి దిగిన భారత బృందం వాటిని అందుకొని అందనంత ఎత్తులో నిలిచింది. అర్ధ దశాబ్ద కాలంగా గుండెలను పిండేస్తున్న ఆవేదనకు విముక్తి లభించింది. గతంలో రెండు సార్లు అందినట్లుగానే అంది చేజారిన కలల కప్‌ను ఎట్టకేలకు మూడో ప్రయత్నంలో హర్మన్‌సేన ముద్దాడింది. 1983 పురుషుల వరల్డ్ కప్ విజయానికి సమానంగా మన అమ్మాయిల రాత మార్చే అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. ఫైనల్ ఒత్తిడిని చిరునవ్వుతో జయిస్తూ తొలిసారి తుదిపోరు చేరిన సౌతాఫ్రికాను టీమిండియా చిత్తుగా ఓడించింది.అయితే పురుషుల టీ20 ప్రపంచకప్ 2024లో సూర్యకుమార్ యాదవ్ అందుకున్న మ్యాచ్ విన్నింగ్ తరహా దృశ్యమే మహిళల వన్డే ప్రపంచకప్ 2025 ఫైనల్లోనూ పునరావృతమైంది. సౌతాఫ్రికా కెప్టెన్, శతక వనిత లారా వోల్వార్డ్ ఇచ్చిన క్యాచ్‌ను బౌండరీ లైన్ వద్ద అమన్‌జోత్ కౌర్ అద్భుతంగా అందుకుంది. భారత జట్టులోనే టాప్ ఫీల్డర్ అయిన అమన్ జోత్ కౌర్.. ఈ క్యాచ్ అందుకునే క్రమంలో తడబడింది. కానీ బంతిపైనే దృష్టిని కేంద్రికరించిన అమన్ జోత్ కౌర్.. ఒంటి చేత్తో బంతిని ఒడిసిపట్టుకుంది. ఈ క్యాచ్ అందుకొని భారత జట్టును విజేతగా నిలబెట్టింది.ఈ క్యాచేనే కనుక అమన్ జోత్ కౌర్ వదిలేసి ఉంటే కప్ కూడా చేజారేది. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా ఓడినా లారా ఓర్వార్డ్ ఒంటరి పోరాటం చేసింది. డేంజరెస్ బ్యాటర్ అయిన ఆమెకు ఒక్క అవకాశం ఇచ్చినా మ్యాచ్‌ను లాగేసుకునేది. షెఫాలీ చెలరేగినా.. దీప్తి మలుపు తిప్పినా.. ఈ క్యాచ్ పట్టకుంటే భారత్‌కు విజయం దక్కేది కాదు. ఈ విజయంలో షెఫాలీ, దీప్తి శర్మ పాత్ర ఉందో.. అంతకు మించిన క్రెడిట్ అమన్ జోత్ కౌర్‌ది. సంచలన క్యాచ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పడంతో టీమిండియా చిరకాల స్వప్నాన్ని నెరవేర్చింది. ప్రస్తుతం ఈ క్యాచ్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా.. నెటిజన్లు సూర్య క్యాచ్‌తో పోల్చుతూ పోస్ట్‌లు పెడుతున్నారు.ఇదే సౌతాఫ్రికా జట్టుతో జరిగిన పురుషుల టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో డేంజరస్ డేవిడ్ మిల్లర్ ఇచ్చిన క్యాచ్‌ను సూర్యకుమార్ యాదవ్ బౌండరీ లైన్‌పై అద్భుతంగా అందుకున్నాడు. ఈ క్యాచ్ 11 ఏళ్ల భారత నిరీక్షణకు తెరదించింది. ఈ క్యాచ్‌ను సూర్య వదిలేసి ఉంటే సిక్సర్‌గా మారేది. భారత్ ఓటమిపాలయ్యేది. మహిళల ప్రపంచకప్‌లో అమన్ జోత్ కౌర్ కూడా ఇదే సీన్‌ను రిపీట్ చేసి భారత్‌ను విజేతగా నిలబెట్టింది.

# శ్రీలీల.. ఎన్ని రోజులు ఇలా




ఒక హీరోయిన్ తొలి సినిమా ఫ్లాప్ అయితే.. మళ్లీ అవకాశాలు దొరకడం కష్టమే. కానీ శ్రీలీల విషయంలో మాత్రం దీనికి భిన్నంగా జరిగింది. తెలుగులో తన తొలి సినిమా 'పెళ్లి సంద-డి' డిజాస్టర్ అయినా.. అందులో తన అందచందాలు, డ్యాన్సులు యూత్‌కు బాగా నచ్చేశాయి. దీంతో తెలుగులో శ్రీలీలకు మంచి ఛాన్సులే వచ్చాయి. అందులోనూ రెండో చిత్రం 'ధమాకా' పెద్ద హిట్టయి శ్రీలీల డ్యాన్సులకు ఇంకా మంచి పేరు రావడంతో ఆమె వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకపోయింది.కెరీర్ ఆరంభంలోనే ఏకంగా మహేష్ బాబుతో 'గుంటూరు కారం'లో జట్టు కట్టే ఛాన్స్ లభించింది. అది కాక స్కంద, భగవంత్ కేసరి లాంటి క్రేజీ ప్రాజెక్టుల్లో నటించే అవకాశం అందుకుంది శ్రీలీల. కానీ 'ధమాకా' తర్వాత కథానాయికగా ఆమెకు ఒక్కటంటే ఒక్క సక్సెస్ లేదు. పైగా ఆమె పాత్రలు రొటీన్ అయిపోతుండడం.. తన నటన తేలిపోతుండడంతో శ్రీలీల కెరీర్ డోలాయమానంలో పడేలా కనిపిస్తోంది.ఒక్క 'భగవంత్ కేసరి'లో తప్పితే శ్రీలీల పెర్ఫామెన్సుకి ఎందులోనూ ప్రశంసలు దక్కలేదు. ఆమెవి కూరలో కరివేపాకు తరహా పాత్రలుగానే ఉంటున్నాయి. హీరోతో రొమాన్స్, కామెడీ చేయడం.. పాటల్లో డ్యాన్సులేయడం.. ఇదీ వరస. మొదట్లో క్యూట్‌గా అనిపించిన తన పాత్రలు, నటన.. తర్వాత ప్రేక్షకులకు మొనాటనస్‌గా తోస్తున్నాయి. స్కంద, ఆదికేశవ, ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్, రాబిన్‌హుడ్, జూనియర్.. ఈ సినిమాలు వేటిలోనూ తన పాత్రకు ప్రాధాన్యం లేదు. నటన గురించి చెప్పుకోవడానికేమీ లేదు. ఆ జాబితాలోకి కొత్తగా 'మాస్ జాతర' కూడా వచ్చి చేరింది.ఇందులో శ్రీలీల పాత్ర, నటన తేలిపోయాయి. అసలే రవితేజ మార్కు రొటీన్ మాస్ మసాలా సినిమా.. అందులో వీక్ క్యారెక్టర్ పడడంతో శ్రీలీల మినిమం ఇంపాక్ట్ కూడా వేయలేకపోయింది. కేవలం డ్యాన్సుల్లో మాత్రం ఆమె మెరిసింది. కానీ సరైన పాత్ర, పెర్ఫామెన్స్ లేకుండా ఎన్నాళ్లిలా పాటల్లో మెరుపులతో సరిపెడుతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సుధ కొంగర దర్శకత్వంలో రానున్న 'పరాశక్తి'లో మ్మాత్రం ఆమె కొత్తగా అనిపించే, పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్ర చేస్తున్నట్లు కనిపిస్తోంది. అదైనా ఆమె కెరీర్‌ను మారుస్తుందేమో చూడాలి.

# రాజశేఖర్ గ్రీన్ సిగ్నల్..ఎంత మంది రెడీగా!




రాజశేఖర్ ఫాంలో ఉన్నంత కాలం కెరీర్ ఎంత గొప్పగా సాగిందన్నది చెప్పాల్సిన పనిలేదు. వరుస సినిమాలతో చిరంజీవి, బాలయ్య, వెంకటేష్, నాగార్జున లాంటి నటీనటులకు పోటీగా సినిమాలు చేసిన నటుడాయన. కొన్నాళ్ల పాటు, తిరుగులేని స్టార్ డమ్ తో కొనసాగారు. కాలక్రమంలో చేసిన సినిమాలు పరాజయం చెందడంతో అవకాశాలు తగ్గాయి. సొంత బ్యానర్లో చేసిన చాలా సినిమాలు ఆశించిన ఫలితాలు రాక ప్రతికూల పరిస్థితులు ఎదుర్కున్నారు. ఈ క్రమంలో స్టార్ హీరోల చిత్రాల్లో కీలక పాత్రల అవకాశాలు నటుడి ఇంటి తలపు తట్టాయి.మెగాస్టార్ లాంటి నటుడు కూడా తన సినిమాల్లో అవకాశాలివ్వాలని చూసారు. ఓ ఆఫర్ కూడా చేసారు. కానీ అప్పట్లో ఆ ఛాన్స్ ని రాజశేఖర్ సున్నితంగా తిరస్కరించారు. చేస్తే హీరో పాత్రలే చేయాలి? అన్న తీరున ఆయన వైఖరి కనిపించింది. అయితే %-%ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్%-% తో రెండేళ్ల క్రితమే తన పద్దతి మార్చుకున్నట్లు కనిపిం చింది. ఆ సినిమాలో ఓ కీలక పాత్రలో అవకాశం రావడంతో..పాత్ర నచ్చడంతో నో చెప్పకుండా పని చేసారు. కానీ ఆ సినిమా వైఫల్యం చెందడంతో అవకాశాలు రాక మరో సినిమా చేయలేదా? వచ్చినా వద్దనుకున్నారా? అన్నది తెలియదు గానీ..తాజాగా ఇప్పుడు ఎలాంటి పాత్రలైనా పోషించడానికి సిద్దంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఓ పాత సంఘటన కూడా గుర్తు చేసుకున్నారు. %-%ఓ సినిమా షూటింగ్ కోసం విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడ ఫోటో గ్రాఫర్ చేతినిండా సినిమాలు ఉన్నాయి . మీరు చాలా లక్కీ అన్నాడు. ఆ రోజు ఆ మాట విలువ తనకు పెద్దగా అర్దం కాలేదన్నారు. కానీ ఇప్పుడా ప్రాముఖ్యత అర్దమవుతుంది. కరోనా సమయంలో నడవలేని పరిస్థితికి వెళ్లాను. అటుపై రెండు నెలల్లో కోలుకున్నా. ఇప్పుడు పని చేయాలి అన్న తపన ఎక్కువైంది. కానీ కథలు నచ్చకే సినిమాలు చేయలేదు.ఆ సమయంలో డైరెక్టర్ అభిలాష్ బైకర్ కథతో వచ్చాడు. నచ్చడంతో వెంటనే ఒకే చేసానన్నారు. ఇంతవరకూ బాగానే ఉంది. సెకెండ్ ఇన్నింగ్స్ విషయంలో రాజశేఖర్ ఫుల్ క్లారిటీగా ఉన్నారు. రాజశేఖర్ కీలక పాత్రలు పోషిం చని సమయంలో చాలా మంది దర్శకులు ట్రై చేసారు. కానీ అప్పుడు ఛాన్స్ ఇవ్వలేదు. మరి ఇప్పుడు తానే ముందుకొచ్చిన వెళ ఎంత మంది దర్శకులు రాజశేఖర్ కోసం పాత్రలు రాస్తారో చూడాలి.

# అచ్చియమ్మ ఆయన అమ్మమ్మ పేరా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా బుచ్చిబాబు సానా %-%పెద్ది%-% చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో చరణ్ పెద్ది పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లతో చరణ్ పాత్ర ఎలా ఉంటుంది? అన్నది ఓ ఐడియా వచ్చింది. పూర్తి మాస్ కోణంలోసాగే రోల్ గా హైలైట్ అవుతుంది అలాగే జాన్వీ కపూర్ అచ్చియమ్మ అనే అమ్మాయి పాత్రలో నటిస్తుంది. ఇందులో మోడ్రన్ అచ్చియమ్మగా కనిపిస్తుంది. పెద్ది ప్రేమికురాలి రోల్ అది. ఆ రెండు పాత్రల మధ్య రొమాన్స్ కూడా ఘాటుగానే ఉంటుందని ఇప్పటికే ప్రచారంలో ఉంది.అయితే జాన్వీకపూర్ పాత్రకు అచ్చియమ్మ అనే పేరు పెట్టడంతో విషయం ఆసక్తికరంగా మారింది. ప్రత్యేకంగా అచ్చియమ్మ అన్నది హైలైట్ గా మారింది. సాధారణంగా ఇలాంటి పేర్లు పాత సినిమాల్లో కనిపిస్తుంటాయి. ఆ తర్వాత కాలంలో కూడా ఏ హీరోయిన్ కు ఇలాంటి పేరు పెట్టలేదు. ఎంత పాత సినిమాలు చేసినా పేర్ల వరకూ మోడ్రన్ గా ఉండేలా చూసుకునే వారు దర్శకులు. కానీ పెద్దిలో హీరోయిన్ పాత్ర పేరు మాత్రం ఇప్పుడు హైలైట్ గా మారింది. ప్రత్యేకంగా అచ్చియమ్మ అని పెట్టడానికి గల కారణాలు ఏంటి? అని ఆరాలు మొదలయ్యాయి.ఈ నేపత్యంలో హీరోయిన్ పాత్ర అలాంటి పేరు డిమాండ్ చేయడంతో పాటు..బుచ్చిబాబు అమ్మమ్మ గారి పేరు కూడా అచ్చియమ్మ అని ఫిలిం సర్కిల్స్ లో మాట్లాడుకుంటున్నారు. ఈనేపథ్యంలో జాన్వీ కపూర్ పాత్ర కు గుర్తుగా అచ్చియమ్మ అని పేరు పెట్టారని చర్చ జరుగుతుంది. మరి ఇందులో నిజమెంత? అన్నది తేలాలి. ఏది ఏమైనా ఈ పేరు పెట్టడం అన్నది పెద్ద సాహసమే. రంగస్థలంలో హీరోయిన్ సమంత పక్కా పల్లెటూరి అమ్మాయి పాత్రలో కని పిస్తుంది. ఆ పాత్రకు సుకుమార్ రామలక్ష్మి అని పేరు పెట్టారు. పల్లెటూరి అమ్మాయికి ఎంతో స్వచ్ఛమైన పేరు.అందులో తెలుగుదనం ఉట్టి పడుతుంది. ఇప్పుడు సుకుమార్ శిష్యుడు అంతకు మించి తెలుగు దనం హైలైట్ అయ్యేలా పాత్రల పేరు పరంగా ఇంకా మూలాల్లోకి వెళ్లినట్లు కనిపిస్తోంది. అచ్చియమ్మ అన్నది టైటిల్ కార్డ్సలో పడుతుంది. సినిమాలో అదే పేరును అచ్చెమ్మ అని కూడా పిలిచే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం %-%పెద్ది%-% ఆన్ సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే. 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. అన్ని పనులు పూర్తి చేసి మార్చిలో లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు.

# ముగ్గురు భామలతో సీనియర్ హీరో రొమాన్స్



టాలీవుడ్ మన్మథుడు అక్కినేని నాగార్జున సోలో హీరోగా సినిమా వచ్చి చాలా కాలమవుతుంది. ఆయన్నుంచి ఆఖరిగా వచ్చిన సినిమా నా సామిరంగ. 99వ సినిమాగా వచ్చిన నా సామిరంగ మంచి హిట్ అవడంతో అక్కినేని ఫ్యాన్స్ కు నాగ్ 100వ సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. ల్యాండ్ మార్క్ మూవీని చాలా భారీగా ప్లాన్ చేయాలని నాగ్ కూడా చాలానే ప్రయత్నాలు చేశారు.అందులో భాగంగానే ఎంతో మంది డైరెక్టర్లు చెప్పిన కథలను విన్నారు. కానీ నాగ్ ను మెప్పించే కథలు రాకపోవడంతో ఆయన వేరే దారిలోకి వెళ్లి ఇతర హీరోలు నటించే సినిమాల్లో కీలక పాత్రల్లో కనిపించారు. అలా చేసిన సినిమాలే కుబేర, కూలీ. ఈ రెండు సినిమాలతో నటుడిగా మంచి సక్సెస్ అందుకున్న నాగ్ రీసెంట్ గానే తన 100వ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లారు.ఎంతో మంది డైరెక్టర్ల కథలను విన్న నాగార్జునకు తమిళ డైరెక్టర్ రా కార్తీక్ చెప్పిన కథ నచ్చడంతో వెంటనే ఆయనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లగా, ఈ మూవీ పవర్ ప్యాక్డ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఉండబోతుందని నాగ్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. ఇదిలా ఉంటే ఇప్పుడీ సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తోంది.కింగ్100 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగ్ సరసన ముగ్గురు హీరోయిన్లు నటించనున్నారని తెలుస్తోంది. అందులో సీనియర్ హీరోయిన్ టబు కీలక పాత్రలో నటిస్తుండగా, రీసెంట్ గా సుస్మితా భట్ మరో హీరోయిన్ గా ఎంపికైనట్టు సమాచారం. మూడో హీరోయిన్ గా ఓ ప్రముఖ హీరోయిన్ ను ఫిక్స్ చేయడానికి మేకర్స్ డిస్కషన్స్ చేస్తున్నారని, రీసెంట్ గానే ఈ మూవీకి సంబంధించిన ఓ చిన్న షెడ్యూల్ కూడా పూర్తైనట్టు తెలుస్తోంది. మరి ముగ్గురు భామలతో నాగ్ ఈసారి ఏ మేరకు మెప్పిస్తారో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM